

"చాలా సమస్యలు మౌనంతో పరిష్కారం అవుతాయి. కానీ, మనం మాటలతో ఆ అవకాశాన్ని చేజార్చుకుంటాం"

- మహాత్మా గాంధీ

Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

| సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 247 | శుక్రవారం 27 ఫిబ్రవరి 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50 |
|---|---|---|---|---|---|

irculated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi




# వయనాడ్‌లో 100 ఇళ్లు...

- శంకుస్థాపన వేళ సరదా అంశం పంచుకున్న రాహుల్ గాంధీ
- వయనాడ్ కొండచరియల బాధితులకు 100 ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన
- భూమిపూజ చేసిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్, వయనాడ్ ఎంపీ ప్రియాంక
- వయనాడ్ ప్రజల కుటుంబంలో ఒకరినయ్యానని చెప్పిన ప్రియాంక గాంధీ
- 40 మంది దుకాణదారులకు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం ప్రకటన
- వయనాడ్‌తో తమది రాజకీయాలకు అతీతమైన బంధమని స్పష్టం చేసిన రాహుల్

న్యూఢిల్లీ,- సూర్య వాస్తవం:

కేరళలోని వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన కారణంగా సర్వం కోల్పోయిన కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచింది. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కలిసి బాధితుల కోసం నిర్మించనున్న 100 ఇళ్ల నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు.

చురల్మల-ముండక్కాయ్ విపత్తు బాధితులకు ఈ ఇళ్లను నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ..

- మిగతా 2లో..

# ఇజ్రాయెల్ టెక్నాలజీపై ప్రధాని మోదీ దృష్టి..

- భారత్-ఇజ్రాయెల్ బంధం మరింత బలోపేతం
- భారత్‌లో పెట్టుబడులు, తయారీ కోసం ముందుకు రావాలని ఇజ్రాయెల్ కంపెనీలకు మోదీ ఆహ్వానం
- ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో కలిసి అక్కడి టెక్నాలజీ ప్రదర్శనను సందర్శించిన మోదీ
- వ్యవసాయం, నీటి నిర్వహణ, ఆరోగ్యం వంటి రంగాల్లో సహకారానికి విస్తృత అవకాశాలున్నాయని వెల్లడి
- గాలి నుంచి నీరు, రోడ్డు ప్రమాదాల నివారణ వంటి టెక్నాలజీలను పరిశీలించిన ప్రధాని



న్యూఢిల్లీ - సూర్య వాస్తవం:

భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి, తయారీ యూనిట్లు స్థాపించడానికి, సాంకేతిక భాగస్వామ్యాలు నిర్మించుకోవడానికి ఉన్న అపార అవకాశాలను అందిపుచ్చుకోవాలని ప్రధాని మోదీ ఇజ్రాయెల్ కంపెనీలను ఆహ్వానించారు. గురువారం ఆయన ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో కలిసి ఇజ్రాయెల్‌లో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక టెక్నాలజీ ప్రదర్శనను సందర్శించారు. ఈ సందర్భంగా మోదీ ఈ పిలుపునిచ్చారు. ఈ ప్రదర్శనలో వ్యవసాయం,

- మిగతా 2లో..




# న్యాయవ్యవస్థపై ఎన్‌సీఈఆర్‌టీ 'కుట్ర'..

- సుప్రీంకోర్టు సంచలన తీర్పు!
- వివాదాస్పద పాఠ్యపుస్తకంపై తక్షణ నిషేధం
- న్యాయవ్యవస్థ రక్తం చిందిస్తోందంటూ సీజేఐ ఆగ్రహం
- బేషరతుగా క్షమాపణలు చెప్పిన కేంద్రం
- అవినీతి పాఠ్యాంశంపై కఠిన చర్యలు.. మార్చి 11న తదుపరి విచారణకు ఆదేశం

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం:

న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను మంటగలిపేలా పాఠ్య పుస్తకాల్లో అభ్యంతరకర అంశాలను ప్రచురించిన ఎన్‌సీఈఆర్‌టీకి సుప్రీంకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. ఎనిమిదో తరగతి సామాజిక శాస్త్ర పుస్తకంలో న్యాయవ్యవస్థలోని అవినీతిపై చేర్చిన అధ్యాయాన్ని తీవ్రంగా పరిగణించిన అత్యున్నత న్యాయస్థానం.. ఆ పుస్తకంపై తక్షణ నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇది కేవలం


- మిగతా 2లో..

# ఆ ప్రాజెక్టుతో ఏ రాష్ట్రానికీ నష్టం లేదు

- పోలవరం-నల్లమల అనుసంధానంతో రెండు రాష్ట్రాలకూ లాభమేనన్న సీఎం చంద్రబాబు
- వచ్చే ఏడాది మే 15 నుంచే నారుమళ్లకు నీరందించేలా ప్రణాళికలు సిద్ధం
- నీళ్లు రాకుండానే వెలిగొండకు రిబ్బన్ కట్ చేసి గత పాలకులు క్రెడిట్ కొట్టేశారు
- రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై త్వరలోనే బ్లూప్రింట్ విడుదల చేస్తామని వెల్లడి
- ప్రతి ఎకరాకు నీరందించి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వడమే లక్ష్యమని స్పష్టీకరణ
- శాసనసభలో సాగునీటి రంగంపై జరిగిన చర్చలో చంద్రబాబు ప్రసంగం

అమరావతి - సూర్య వాస్తవం:

పోలవరం-నల్లమల సాగర్ అనుసంధాన ప్రాజెక్టుతో ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని, దీనిపై పొరుగు రాష్ట్రం అభ్యంతరాలు వ్యక్తం చేయాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వృథాగా సముద్రంలోకి పోతున్న గోదావరి వరద జలాలను మాత్రమే ఈ ప్రాజెక్టు ద్వారా తరలిస్తామని ఆయన



శాసనసభలో వివరించారు. గోదావరిపై ఎగువ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినప్పుడు తాము ఎన్నడూ అభ్యంతరం చెప్పలేదని గుర్తుచేశారు. ఈ అనుసంధాన ప్రాజెక్టు వల్ల రెండు తెలుగు రాష్ట్రాలకూ మేలు జరుగుతుందని ఆయన అన్నారు. గురువారం నాడు శాసనసభలో సాగునీటి రంగంపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

**మే 15కే నారుమళ్లకు నీళ్లు**

రాష్ట్రంలో నీటి భద్రతకు కూటమి ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకెళుతోందని చంద్రబాబు తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా నీటి భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, పరిశ్రమలు, పెట్టుబడులకు నీరే కీలకమని అన్నారు. రాష్ట్రంలోని జలాశయాల్లో ప్రస్తుతం 793 టీఎంసీల నీరు నిల్వ ఉందని, అందుకే ఈసారి పంటల సీజన్‌ను ముందుకు జరిపి, వచ్చే ఏడాది మే 15 నుంచే నారుమళ్లకు నీరందించేలా ప్రణాళిక రచించామని ప్రకటించారు. ఈ విషయంపై రైతులను చైతన్యవంతం చేయాలని ప్రజాప్రతినిధులకు ఆయన సూచించారు. ప్రతి ఎకరాకు నీరందించి తెలుగు తల్లికి జలహారతి ఇవ్వడమే తన లక్ష్యమని, దీనికోసం రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పూర్తిపై త్వరలోనే ఒక బ్లూప్రింట్ విడుదల చేస్తామని వెల్లడించారు.

**ప్రాజెక్టులన్నీ మా హయాంలో కట్టినవే**

రాష్ట్రంలో నిర్మించిన ప్రాజెక్టులన్నీ తమ హయాంలోనివేనని

- మిగతా 2లో..

# త్వరలో హార్వర్డ్ యూనివర్సిటీతో ఒప్పందం

- అక్కడి అధ్యాపకులు ఇక్కడి అధికారులకు శిక్షణ ఇస్తారు - హార్డ్‌వర్క్‌ను స్మార్ట్‌గా చేస్తేనే సత్ఫలితాలు : గ్రూప్-1,2 అధికారుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ - సూర్య వాస్తవం:

హార్వర్డ్ యూనివర్సిటీతో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎమ్‌సీహెచ్ఆర్‌డీ) త్వరలో ఒప్పందం చేసుకోనుందని సీఎం ఏ రేవంత్‌రెడ్డి తెలిపారు. హార్వర్డ్ నుంచి అనుభజ్ఞులైన అధ్యాపకులు ఇక్కడకు వచ్చి సుపరిపాలనపై శిక్షణ ఇస్తారని చెప్పారు. దీనివల్ల రాష్ట్రంలోని అధికారుల్లో హార్డ్‌వర్క్‌ను స్మార్ట్‌వర్క్‌గా మార్చుకొని ఎలా పనిచేయాలో తెలుస్తుందని వివరించారు. ప్రతి మనిషి నిత్య విద్యార్థే అనీ, ప్రపంచంలో తెలుసుకోవాల్సిన అనేక



విషయాలు ఉన్నాయని అన్నారు. గ్రూప్-1,2 పరీక్షల్లో ఉత్తీర్ణులై, కొత్తగా విధుల్లోకి చేరుతున్న

- మిగతా 2లో..


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


## ఏపీ మద్యం స్కాంలో సిట్ ముందు లొంగిపోయిన ముప్పిడి అవినాష్ రెడ్డి

- ఏపీ మద్యం కుంభకోణం కేసులో నిందితుడు అవినాష్ రెడ్డి సిట్ ముందు లొంగుబాటు
- సుప్రీంకోర్టు ఆదేశాలతో లొంగిపోయిన అవినాశ్ రెడ్డి
- వైసీపీ హయాంలో జరిగిన రూ.3,500 కోట్ల స్కాంలో ఈయన ఏ7 నిందితుడు
- ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ నేతృత్వంలో కొనసాగుతున్న సిట్ దర్యాప్తు

2

## దక్షిణాదిపై జనసేన గురి

- 'మెంబర్‌షిప్ టు లీడర్‌షిప్' లక్ష్యంగా నేటి నుంచి ఐదు రాష్ట్రాల్లో సభ్యత్వ సమరభేరి
- మూడో విడత సభ్యత్వ నమోదుకు జనసేన శ్రీకారం
- ఏపీ, టీజీ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం
- ఉద్యమి, సాధక్, ప్రదాత పేర్లతో మూడు వర్గాలుగా సభ్యత్వాలు

2

# వయనాడ్‌లో 100 ఇళ్లు...

(మొదటిపేజీ తరువాయి)

ఈ విపత్తు వయనాడ్ ప్రజల ధైర్యాన్ని, మానవత్వాన్ని ప్రపంచానికి చూపిందన్నారు. "మీరు చాలా కోల్పోయారు, కానీ మీ ధైర్యాన్ని, మానవత్వాన్ని కోల్పోలేదు" అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన తన సోదరి ప్రియాంకతో ప్రయాణంలో జరిగిన ఓ సరదా సంఘటనను పంచుకున్నారు. "నేను మా సోదరితో సరదాగా ఏదో అన్నాను. అప్పటి నుంచి ఆమె నాతో మాట్లాడటం లేదు. ఇక్కడికి ఫ్లైట్‌లో వచ్చేంత వరకు ముభావంగానే ఉంది. కానీ వయనాడ్‌లో అడుగుపెట్టగానే ఆమె మారిపోయింది. మాకు వయనాడ్ అంటే అదే!" అని చెప్పడంతో సభలో నవ్వులు పూశాయి. ఈ ప్రాంతంతో తమకు రాజకీయాలకు అతీతమైన బంధం ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రియాంక గాంధీ మాట్లాడుతూ... జూలై 30న విపత్తు జరిగిన వెంటనే తాను ఈ ప్రాంతానికి వచ్చినప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. "ఆ రోజు నేను చూసిన దృశ్యాలు నా జీవితంలో మర్చిపోలేను" అని అన్నారు. ఇళ్లు, జీవనోపాధి, వ్యాపారాలు కోల్పోయిన కుటుంబాల పరిస్థితి తనను కలచివేసిందని చెప్పారు. అప్పటికి, ఇప్పటికి తాను మీ కుటుంబంలో ఒకరిగా మారిపోయానని భావోద్వేగంగా అన్నారు. ఈ సమస్యను పార్లమెంటులో ప్రస్తావించామని, కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసి జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరామని ప్రియాంక తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి నిలిచారని ప్రశంసించారు. ఈ ప్రాజెక్టు కింద ప్రతి కుటుంబానికి 8 సెంట్ల స్థలంలో 1,100 చదరపు అడుగుల ఇల్లు నిర్మించి ఇవ్వనున్నారు. అలాగే, నష్టపోయిన 40 మంది దుకాణదారులు తమ వ్యాపారాలను తిరిగి ప్రారంభించుకోవడానికి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించారు.

# ఇజ్రాయెల్ టెక్నాలజీపై ప్రధాని మోదీ దృష్టి..

(మొదటిపేజీ తరువాయి)

నీటి నిర్వహణ, ఆరోగ్యం, స్మార్ట్ మొబిలిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సైబర్ సెక్యూరిటీ, క్వాంటమ్ టెక్నాలజీస్ వంటి అనేక రంగాల్లో ఇజ్రాయెల్ సాధించిన అద్భుతమైన ఆవిష్కరణలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పలు కంపెనీల సీఈఓలు, శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలతో ప్రధాని మోదీ నేరుగా సంభాషించారు. ఇక్కడ ప్రదర్శించిన అత్యాధునిక సాంకేతికతలు భారత్-ఇజ్రాయెల్ మధ్య ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, వ్యాపార భాగస్వామ్యాన్ని మరింత పెంచడానికి ఎంతగానో దోహదపడతాయని మోదీ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా వ్యవసాయం, నీటి నిర్వహణ, ఆరోగ్య సేవలు, డిజిటల్ రంగాల్లో సహకారానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా గాలి నుంచి తాగునీటిని ఉత్పత్తి చేసే 'వాటర్‌జెన్' టెక్నాలజీని, గురుత్వాకర్షణ శక్తితో పనిచేసే మైక్రో-ఇరిగేషన్ వ్యవస్థ 'ఎన్-డ్రిప్'ను మోదీ ఆసక్తిగా పరిశీలించారు. అలాగే, రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సెన్సార్లు, చిప్ టెక్నాలజీని ప్రదర్శించిన 'మొబైల్‌ఐ' సంస్థ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారంగా పనిచేసే అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరికరం, సైబర్ దాడులను నిరోధించే వ్యవస్థలు, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి పలు కీలక ఆవిష్కరణల గురించి అధికారులు ప్రధానికి వివరించారు. ఆధునిక ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు "ఇండియా-ఇజ్రాయెల్ ఇన్నోవేషన్ బ్రిడ్జ్" కార్యక్రమం కింద ఇరు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని ఈ సందర్భంగా అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య సాంకేతిక, వాణిజ్య సంబంధాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని భావిస్తున్నారు.

# న్యాయవ్యవస్థపై ఎన్‌సీఈఆర్‌టీ 'కుట్ర'..

(మొదటిపేజీ తరువాయి)

పొరపాటు కాదు న్యాయవ్యవస్థను కించపరిచేలా చేసిన ఉద్దేశపూర్వక కుట్ర అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

**బుల్లెట్ తగిలి రక్తం చిందిస్తోంది: సీజేఐ**

విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అత్యంత ఘాటైన పదజాలంతో విరుచుకుపడ్డారు. "ఎన్‌సీఈఆర్‌టీ ప్రయోగించిన బుల్లెట్ తో న్యాయవ్యవస్థ రక్తం చిందిస్తోంది. కోర్టుల విశిష్ట చరిత్రను వివరించాల్సింది పోయి వ్యవస్థను అణచివేసేలా పాఠాలు రాయడం సరికాదు" అని మండిపడ్డారు. యువత మనసుల్లో న్యాయవ్యవస్థ పట్ల అగౌరవం కలిగించేలా ఈ పాఠ్యాంశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బాధ్యులెవరో తేలేవరకు ఈ విషయాన్ని వదిలిపెట్టబోమని, జవాబుదారీతనం ఉండాల్సిందేనని స్పష్టం చేశారు.

**కేంద్రం బేషరుతు క్షమాపణ**

కోర్టు ఆగ్రహాన్ని గమనించిన కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా బేషరుతుగా క్షమాపణలు కోరారు. ఈ పాఠ్యాంశాన్ని ప్రభుత్వం ఏమాత్రం సమర్థించడం లేదని, పబ్లిక్ నోటీసు ద్వారా క్షమాపణలు చెబుతామని వెల్లడించారు. ఇప్పటికే వివాదాస్పద పుస్తకాల పంపిణీని నిలిపివేసి, వెబ్‌సైట్ నుంచి కూడా ఆ పాఠాలను తొలగించామని కోర్టుకు వివరించారు.

**కఠిన చర్యలకు ఆదేశం**

ఈ వ్యవహారంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎన్‌సీఈఆర్‌టీ డైరెక్టర్, స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీకి కోర్టు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. కాగా, సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ సింఘ్వీలు ఈ వివాదాన్ని కోర్టు దృష్టికి తీసుకురావడంతో సుప్రీంకోర్టు దీనిని సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టింది. ఈ కేసులో తదుపరి పరిణామాలు మార్చి 11న జరిగే విచారణలో వెల్లడికానున్నాయి.

# త్వరలో హార్వర్డ్ యూనివర్సిటీతో ఒప్పందం

(మొదటిపేజీ తరువాయి)

అధికారుల శిక్షణ ముగింపు కార్యక్రమం గురువారంనాడిక్కడి ఎమ్‌సీహెచ్ఆర్‌డీలో జరిగింది. దీనికి సీఎం ముఖ్యఅతిథిగా హాజరై నూతన అధికారులకు దిశానిర్దేశం చేశారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన అధికారులను అభినందించారు. మొన్నటి వరకు విద్యార్థులుగా, నిన్నటి వరకు నిరుద్యోగులుగా, ఇప్పుడు అధికారులుగా మారుతున్నారని గుర్తుచేశారు. ప్రజాపాలనలో 4 కోట్ల తెలంగాణ ప్రజలకు మీరంగా సేవలు అందించబోతున్నారని చెప్పారు. తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ ఆధిపత్యాన్ని ఒప్పుకోరనీ, రాంజీ గోండు, కొమరం భీం రాజ్యాల కోసం పోరాటం చేయలేదనీ, అధిపత్యం చెలాయిస్తున్న వారిపై తిరుగుబాటు చేశారని వివరించారు.

# ఆ ప్రాజెక్టుతో ఏ రాష్ట్రానికీ నష్టం లేదు

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు స్పష్టం చేశారు. 2014-19 మధ్య సాగునీటి రంగానికి రూ.68 వేల కోట్లు ఖర్చు చేశామని గుర్తుచేశారు. ఎన్టీఆర్ హయాంలోనే రాయలసీమకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా వంటి ప్రాజెక్టులు వచ్చాయని, తాము పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చి, శ్రీశైలంలో 100 టీఎంసీలు రాయలసీమకు తరలించామని వివరించారు. అందుకే ఆ ప్రాంతం నేడు రతనాల సీమగా మారుతోందన్నారు.

**వెలిగొండపై గత పాలకుల క్రెడిట్ చోరీ**

గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వెలిగొండ ప్రాజెక్టుకు నీళ్లు రాకుండానే రిబ్బన్ కట్ చేసి క్రెడిట్ కొట్టేసే ప్రయత్నం చేశారని ఎద్దేవా చేశారు. 30 ఏళ్ల క్రితం శంకుస్థాపన చేసిన ఆ ప్రాజెక్టు మొదటి దశను ఈ ఏడాది జూలైలోనే పూర్తి చేసి నీళ్లిస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పూర్తికి మరో రూ.2500 కోట్లు అవసరమని, ఇప్పటికే ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులకు రూ.456 కోట్లతో శంకుస్థాపన చేశామని తెలిపారు. అదేవిధంగా కుప్పం కాలువలో ట్యాంకర్లతో నీళ్లు పోసి ప్రచారం చేసుకున్నారని విమర్శించారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసి డయాఫ్రాం వాల్‌ను గోదావరిలో కలిపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రాజెక్టును మళ్లీ పరుగులు పెట్టించి పుష్కరాల కంటే ముందే పూర్తి చేస్తామన్నారు.

**ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీరు**

ప్రస్తుతం రాష్ట్రంలోని జలాశయాలు 793 టీఎంసీల నీటితో కళకళలాడుతున్నాయని సీఎం తెలిపారు. జల సంరక్షణ చర్యల వల్ల రాష్ట్రవ్యాప్తంగా భూగర్భ జలాలు సగటున 6 మీటర్లు పెరిగాయని, దీనివల్ల రూ.91 కోట్ల విద్యుత్ ఆదా అయిందని వివరించారు. తాను చేయని తప్పుకు 53 రోజులు జైల్లో పెట్టారని, అయినా రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరివ్వాలన్న సంకల్పంతో పనిచేస్తున్నానని అన్నారు. నీటి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, కొందరు కేవలం రాజకీయం కోసమే నీటి సమస్యలను సృష్టిస్తున్నారని విమర్శిం చారు. ప్రతి ఇంటికీ తాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీరు, పరిశ్రమలకు నీరు అందించడమే లక్ష్యంగా ముందుకెళతామని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

### ఏపీ మద్యం స్కాంలో

# సిట్ ముందు లొంగిపోయిన ముప్పిడి అవినాష్ రెడ్డి

- ఏపీ మద్యం కుంభకోణం కేసులో నిందితుడు అవినాశ్ రెడ్డి సిట్ ముందు లొంగుబాటు
- సుప్రీంకోర్టు ఆదేశాలతో లొంగిపోయిన అవినాశ్ రెడ్డి
- వైసీపీ హయాంలో జరిగిన రూ.3,500 కోట్ల స్కాంలో ఏ7 నిందితుడు
- ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ నేతృత్వంలో కొనసాగుతున్న సిట్ దర్యాప్తు

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏడో నిందితుడిగా ఉన్న ముప్పిడి అవినాశ్ రెడ్డి ఇవాళ విజయవాడలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఎదుట లొంగిపోయారు. ముందస్తు బెయిల్ మంజూరు చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించి, ఈ నెల 26లోగా లొంగిపోవాలని ఆదేశించిన రెండు రోజులకే ఆయన సిట్ విచారణకు హాజరయ్యారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం, అవినాశ్ రెడ్డి కచ్చితంగా లొంగిపోయి దర్యాప్తునకు సహకరించాలని స్పష్టం చేసింది. అరెస్టు నుంచి రక్షణ కల్పించాలన్న ఆయన అభ్యర్థనను తిరస్కరించింది. అయితే, ట్రయల్ కోర్టులో రెగ్యులర్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు స్వేచ్ఛనిచ్చింది. అంతకుముందు ఏపీ హైకోర్టు ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేయడంతో అవినాశ్ రెడ్డి సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో (2019-24) ఎక్సైజ్ పాలసీని మార్చి, డిస్టిలరీల నుంచి ముడుపులు స్వీకరించడం ద్వారా సుమారు రూ. 3,500 కోట్ల కుంభకోణం జరిగిందని ప్రధాన ఆరోపణ.


మద్యం సరఫరాదారుల నుంచి కమీషన్ల రూపంలో వసూలు చేసిన డబ్బును అవినాశ్ రెడ్డి విదేశాలకు తరలించి మనీలాండరింగ్‌కు పాల్పడ్డారని అభియోగాలు నమోదయ్యాయి. ఆయన దేశం విడిచి పారిపోయాడని, ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డి ఇందుకు సహకరించాడని ప్రాసిక్యూషన్ గతంలో కోర్టుకు తెలిపింది. 2024లో టీడీపీ-ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కుంభకోణంపై కేసు నమోదైంది. తొలుత ఎక్సైజ్ శాఖ అధికారి ఫిర్యాదుతో సీఐడీ దర్యాప్తు ప్రారంభించగా, తర్వాత ప్రభుత్వం కేసును లోతుగా విచారించేందుకు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు నేతృత్వంలో సిట్‌ను ఏర్పాటు చేసింది.

ఈ కేసులో ఐపీసీ, అవినీతి నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద మంగళగిరి సీఐడీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. వైసీపీ నేతలు తమకు అనుకూలమైన నూతన మద్యం పాలసీని ప్రోత్సహించి, కొత్త బ్రాండ్లను ప్రవేశపెట్టి, డిస్టిలరీ కంపెనీల నుంచి ముడుపులు స్వీకరించారని, తద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం కలిగించారని సిట్ దర్యాప్తులో తేలినట్లు సమాచారం. ఈ కేసులో పలువురు ఎంపీలు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు, డిస్టిలరీ కంపెనీల యజమానులను కూడా సిట్ నిందితులుగా చేర్చింది. అవినాశ్ రెడ్డి లొంగుబాటుతో ఈ కేసు దర్యాప్తు మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉంది.

# దక్షిణాదిపై జనసేన గురి

- 'మెంబర్‌షిప్ టు లీడర్‌షిప్' లక్ష్యంగా నేటి నుంచి ఐదు రాష్ట్రాల్లో సభ్యత్వ సమరభేరి
- మూడో విడత సభ్యత్వ నమోదుకు జనసేన శ్రీకారం
- ఏపీ, టీజీ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్టలలో సభ్యత్వ నమోదు
- ఉద్యమి, సాధక్, ప్రదాత పేర్లతో మూడు వర్గాలుగా సభ్యత్వాలు

అమరావతి - సూర్య వాస్తవం




రాజకీయాల్లో సరికొత్త మార్పు కోసం జనసేనాని పవన్ కల్యాణ్ వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. సంస్థాగతంగా పార్టీని పటిష్ఠం చేయడమే లక్ష్యంగా, 'మెంబర్‌షిప్ టు లీడర్‌షిప్' అనే శక్తిమంతమైన నినాదంతో మూడో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదుకు నేడు జనసేన శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు పిఠాపురం నియోజకవర్గానికే పరిమితమైన ఈ కార్యక్రమం, నేటి నుంచి విస్తృత రూపం దాల్చనుంది. కేవలం ఆంధ్రప్రదేశ్ కే పరిమితం కాకుండా తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుతో పాటు మహారాష్ట్రలోనూ తన ఉనికిని చాటుకోవాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. రాబోయే పార్టీ ఆవిర్భావ దినోత్సవం నాటికి భారీ స్థాయిలో సభ్యులను చేర్చుకోవడం ద్వారా కేడర్ బలాన్ని ప్రదర్శించాలని అధినేత పవన్ కల్యాణ్ స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈసారి క్రియాశీలక సభ్యత్వ రుసుమును రూ. 500 నుండి రూ. 400కు తగ్గించి సామాన్యులకు మరింత చేరువయ్యే ప్రయత్నాన్ని జనసేన చేస్తోంది.

కేవలం సభ్యత్వాలు తీసుకోవడమే కాకుండా, కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ భారీ ఇన్సూరెన్స్ ప్యాకేజీని ప్రకటించింది. సభ్యత్వం తీసుకున్న వారికి రూ. 5 లక్షల రూపాయల ప్రమాద బీమాతో పాటు, ప్రమాదవశాత్తు శాశ్వత వైకల్యం సంభవిస్తే రూ. 2 లక్షల రూపాయలు, గాయపడితే రూ. 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందించేలా పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. వసూలైన సభ్యత్వ రుసుమును పూర్తిగా పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసమే వినియోగించడం ద్వారా కేడర్‌లో భరోసా నింపే ప్రయత్నం చేస్తోంది. పార్టీ నిర్మాణంలో క్రమశిక్షణను పెంచేందుకు సభ్యత్వాన్ని ఈసారి మూడు విభిన్న వర్గాలుగా విభజించారు. ఉద్యమి, సాధక్, ప్రదాత అనే పేర్లతో కార్యకర్తల పనితీరు, నిబద్ధత ఆధారంగా ఈ వర్గీకరణ సాగనుంది. ఇప్పటికే గత రెండు విడతల్లో విజయవంతంగా 13 లక్షల మందికి పైగా సభ్యులను నమోదు చేసుకున్న జనసేన, ఈ మూడో విడత ద్వారా రికార్డు స్థాయి సంఖ్యను చేరుకోవాలని భావిస్తోంది. సిద్ధాంతాల ప్రచారం, గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతమే ధ్యేయంగా సాగుతున్న ఈ సభ్యత్వ డ్రైవ్ ను పవన్ కల్యాణ్ స్వయంగా పర్యవేక్షిస్తుండటంతో శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

## సంపాదకీయం

# ఓటింగ్‌కు ఏఐ మిక్సింగ్



భారత ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేయడంపై కేంద్ర ఎన్నికల సంఘం దృష్టి సారించింది. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనది. అయితే వలసలు, అనారోగ్యం లేదా ఇతర అనివార్య కారణాల వల్ల లక్షలాది మంది తమ ఓటు హక్కును వినియోగించుకోలేక పోతున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా బిహార్ రాష్ట్ర ఎన్నికల సంఘం 'కృత్రిమ మేధ' 'బ్లాక్‌చెయిన్' సాంకేతికతలతో కూడిన ఇ-ఓటింగ్ విధానాన్ని తెరపైకి తెచ్చింది. 2026లో జరిగిన 'ఏఐ ఇంపాక్ట్ సమిట్'లో ఈ విధానాన్ని ప్రదర్శించి దేశవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది. ఇందుకోసం ఢిల్లీ భారత మండపంలో కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ల జాతీయ రౌండ్ టేబుల్ సమావేశం జరగనుంది. ఇది 27 ఏళ్ల తర్వాత కేంద్ర, రాష్ట్ర ఎన్నికల అధికారులు మధ్య జరుగుతున్న రౌండ్ టేబుల్ సమావేశం. ఈవీఎంలు, ఓటర్ల జాబితాలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ఎన్నికల ప్రక్రియలను బలోపేతం చేయడం అంశాలపై అధికారులు చర్చలు జరపనున్నారు. చివరిసారిగా ఇలాంటి సమావేశం 1999లో జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అధ్యక్షత వహిస్తారు. ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు డాక్టర్ వివేక్ జోషి సమక్షంలో ఈ సమావేశం జరుగుతుంది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల రాష్ట్ర ఎన్నికల కమిషనర్లు, చట్టపరమైన, సాంకేతిక నిపుణులు పాల్గొంటారు. మొత్తం 36 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల నుంచి రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రధాన ఎన్నికల అధికారులు పాల్గొనున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ల పనితీరు, ఎన్నికల ప్రక్రియలు, లాజిస్టిక్స్‌ను పెంపొందించడం, నిర్మా ణాత్మక ఆలోచనల మార్పిడికి ఎన్నికల నిర్వహణలో సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేయడం అంశాలపై చర్చలు జరగనున్నాయి.ఎన్నికల ప్రక్రియలను బలోపేతం చేయడంతో పాటు, సాంకేతికత, ఈవీఎంలు, ఓటర్ల జాబితా అంశాలపై చర్చలు జరగనున్నాయి. ఇటీవల ప్రారంభించినడిజిటల్ ప్లాట్‌ఫామ్, ఎన్నికల సేవలను క్రమబద్ధీకరించడంలో మార్పులు, సాంకేతికత వినియోగ కార్యాచరణ కార్యక్రమాలపై ఎన్నికల కమిషన్ సీనియర్ అధికారులు ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పటిష్టత, పారదర్శకత, భద్రత అంశాలపై రాష్ట్రాల ఎన్నికల అధికారులకు ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు సీనియర్ ఎన్నికల అధికారులు.. అన్ని ప్రాంతాలలో ఓటర్ల జాబితా తయారీని నియంత్రించే చట్టపరమైన మార్గదర్శకాలను సులభతరం చేయడానికి, ప్రజాప్రాతినిధ్య చట్టం, 1950కి సంబంధించి రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల వారీగా ఓటర్ల అర్హతపై చర్చలు జరగనున్నాయి. ఆర్టికల్స్ 243ఐ, 243జిం ప్రకారం పంచాయతీలు, మున్సిపల్ సంస్థలకు ఎన్నికల జాబితా తయారీ, నిర్వహణ పర్యవేక్షణ, దిశానిర్దేశం నియంత్రణను రాష్ట్ర ఎన్నికల కమిషన్లు కలిగి ఉన్నాయి. దేశవ్యాప్తంగా సర్ ప్రక్రియ సహా త్వరలో జమిలి ఎన్నికల పై చర్చ జరుగుతున్న నేపథ్యం కేంద్ర రాష్ట్ర ఎన్నికల అధికారుల సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది.ద్యోగాల కోసం ఇతర నగరాలకు వెళ్లే కార్మికులు, దూర ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థులు, అలాగే శారీరక ఇబ్బందులు ఎదుర్కొనే వృద్ధులు, వికలాంగులకు ఈ విధానం ఒక వరంలా మారనుంది. పోలింగ్ కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండానే, తమ వద్ద ఉన్న స్మార్ట్‌ఫోన్ ద్వారానే సురక్షితంగా ఓటు వేసే వెసులుబాటును ఈ ఇ-ఓటింగ్ యాప్ కల్పిస్తుంది. పట్టణ ప్రాంతాల్లో తగ్గుతున్న ఓటింగ్ శాతాన్ని పెంచడమే లక్ష్యంగా బిహార్ ప్రభుత్వం ఇప్పటికే మున్సిపల్ ఉప ఎన్నికల్లో దీనిని విజయవంతంగా పరీక్షించింది. ఈ ఓటింగ్ సాంకేతికతతో పకడ్బందీ భద్రత డిజిటల్ ఓటింగ్ అనగానే భద్రతపై అనేక అంచనాలు ఉంటాయి. అందుకే బిహార్ ఎన్నికల సంఘం అత్యున్నత స్థాయి రక్షణ చర్యలను చేపట్టింది: ఫేషియల్ రికగ్నిషన్: ఓటరు గుర్తింపు కార్డు డేటాబేస్ ఆధారంగా ముఖ గుర్తింపు ప్రక్రియ ద్వారా అసలైన ఓటరును గుర్తిస్తారు. బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ: వేసిన ప్రతి ఓటు ఎన్‌క్రిప్ట్ చేయబడి బ్లాక్‌చెయిన్‌లో రికార్డ్ అవుతుంది. దీనివల్ల డేటాను ఎవరూ ట్యాంపర్ చేయడం లేదా మార్చడం అసాధ్యం. డిజిటల్ ఈవీఎం: స్మార్ట్ కాంట్రాక్ట్ వ్యవస్థ ద్వారా డిజిటల్ పద్ధతిలో ఓట్ల లెక్కింపు జరుగుతుంది. రిటర్నింగ్ అధికారి డిజిటల్ సిగ్నేచర్ ఉంటేనే డేటా డీక్రిప్ట్ అవుతుంది. ఓటు వేయడం ఇప్పుడు సులభం ఓటర్లు ముందుగా అధికారిక యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, ఓటీపీ ద్వారా మొబైల్‌ను ధ్రువీకరించుకోవాలి. ఆపై ఎపిక్ కార్డు వివరాలు నమోదు చేసి, లైవ్ ఫేషియల్ రికగ్నిషన్ ద్వారా తమను తాము ధ్రువీకరించుకున్న తర్వాత నేరుగా ఓటు వేయవచ్చు. ఈ ప్రక్రియ అంతా అత్యంత రహస్యంగా, పారదర్శకంగా సాగేలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఏదైనా కొత్త వ్యవస్థ అమల్లోకి వచ్చినప్పుడు కొన్ని ఇబ్బందులు సహజం. పాత ఫోటోలు స్పష్టంగా లేకపోవడం, ఇంటర్నెట్ అంతరాయాలు, డిజిటల్ అక్షరాస్యత లేకపోవడం వంటి సవాళ్లు ఉన్నప్పటికీ.. బిహార్ ఎన్నికల సంఘం నమూనా ఓటింగ్ ద్వారా ప్రజల్లో, రాజకీయ పార్టీల్లో నమ్మకాన్ని కలిగించగలిగింది. ఫలితాల లెక్కింపు కోసం కూడా ఏఐ ఆధారిత ఓసీఆర్ వ్యవస్థను వాడుతుండటం వల్ల మానవ తప్పిదాలకు తావు లేకుండా వేగంగా ఫలితాలు వెలువడనున్నాయి.. మరో వైపు ఏపీ, తెలంగాణ సహా 22 రాష్ట్రాల్లో ఓటర్ జాబితాలను సవరించబోతోంది. దీన్నే సర్ అని పిలుస్తున్నారు. అంటే.. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అని అర్థం. ఈ సర్ ద్వారా.. కేంద్ర ఎన్నికల సంఘం.. ఓటర్ల జాబితాల్ని పూర్తిగా పరిశీలించి, తప్పులను సరిచేస్తుంది. అంటే ప్రక్షాళన చేస్తుందన్నమాట. ఇది ఏప్రిల్ నుంచి మొదలయ్యే ఛాన్స్ ఉంది. ఈ సర్ ప్రక్రియను ఈసీ.. ఇప్పటికే బీహార్‌లో పూర్తి చేసింది. మరో 9 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో పూర్తి చేస్తూ ఉంది. మిగతా 22 రాష్ట్రాలూ, కేంద్ర పాలిత ప్రాంతాల సంగతి చూడబోతోంది. ఇది పూర్తైతే.. ఓటర్ల జాబితాలో అక్రమాలు దాదాపు తొలగినట్లే అవుతుంది. అప్పుడు ప్రజల నుంచి పెద్దగా అభ్యంతరాలు రాకపోవచ్చు. 2027లో కేంద్రం జనాభా లెక్కల గణన ప్రారంభించాలి అనుకుంటోంది. అప్పటికల్లా... ఓటర్ల జాబితాలను పర్ఫెక్ట్ చెయ్యాలి అని ఇఅఎ ప్లాన్ చేస్తోంది.ఈ సర్ ప్రక్రియ మొదలయ్యాక.. ఎన్నికల అధికారులు, సిబ్బందీ.. ప్రతీ ఇంటికీ వస్తారు. ఇంట్లో అందరి ఓటర్ జాబితాల్నీ చెక్ చేస్తారు. పూర్తి వివరాల్ని క్రాస్ చెక్ చేస్తారు. ఏవైనా తప్పులు ఉంటే, వెంటనే సరిచేస్తారు. ఓటర్ల జాబితాలో పేరు ఉండి, ఆ వ్యక్తి లేకపోతే, ఆ పేరును జాబితా నుంచి తొలగిస్తారు. కాబట్టి.. వాళ్లు వచ్చే లోపే.. ఏవైనా సమస్యలు ఉంటే.. మనమే ముందుగా సరిచేసుకోవడం మేలు.ఈ సర్ ప్రక్రియ ద్వారా.. కొన్ని లక్షల ఓటర్ల పేర్లను ఈసీ తొలగిస్తోంది. బెంగాల్‌లో 58లక్షల మందికి పైగా ఓటర్ల పేర్లను తొలగించింది సీఈసీ. ఇది నచ్చని సీఎం మమతా బెనర్జీ.. రచ్చ రచ్చ చేశారు. అసలు సర్ ప్రక్రి యనే రద్దు చెయ్యాలన్నారు. కానీ.. సుప్రీంకోర్టు.. సర్ కొనసాగించాలనీ.. దానికి ఎలాంటి అడ్డంకులూ సృష్టించకూడదని బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇలాంటి అభ్యంతరాలు మన తెలుగు రాష్ట్రాల్లో రాకపోవచ్చు. కాకపోతే, ఎన్ని పేర్లను ఏపీ, తెలంగాణలో తొలగిస్తుందో అనే చర్చ మొదలైంది. చూద్దాం ఏం జరుగుతుందో.

# అసెంబ్లీ వేదికగా రాజకీయ కురుక్షేత్రం



**విజయవాడ - సూర్య వాస్తవం**

కల్తీ నెయ్యి వ్యవహారంపై ఏపీ అసెంబ్లీ వేదికగా రాజకీయ కురుక్షేత్రం మొదలుకానుంది. ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యంత ప్రతిష్టాత్మకగా తీసుకుని, వాస్తవాలను ప్రజల ముందు ఉంచేందుకు వ్యూహరచన చేసింది. తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా గత ప్రభుత్వ హయాంలో జరిగిన నెయ్యి కల్తీ వ్యవహారం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో చిచ్చు రేపుతోంది. ఈ సున్నితమైన అంశంపై శాసనసభలో సుదీర్ఘ చర్చకు రంగం సిద్ధమైంది. కేవలం ఆరోపణలతో సరిపెట్టకుండా, ఆధారాలతో సహా వైసీపీ వైఫల్యాలను ఎండగట్టాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించుకుంది. వైసీపీ అధికారంలోకి రాగానే చేసిన నెయ్యి కల్తీ నుంచి అ నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ఇచ్చిన నివేదికతో సహా ప్రస్తుతం విచారణ జరుపుతున్న ఏకసభ్య కమిషన్ వరకు ప్రతి అంశాన్ని ప్రభుత్వం సభ ముందు ఉంచనుంది. గత ప్రభుత్వ హయాంలో హిందూ ధర్మానికి, భక్తుల మనోభావాలకు జరిగిన ద్రోహాన్ని సాక్ష్యాధారాలతో నిరూపించడమే లక్ష్యంగా పాలకపక్షం అడుగులు వేస్తోంది. టెండర్ల ప్రక్రియలో జరిగిన లోపాలు, తక్కువ ధరకు నెయ్యి సరఫరా వెనుక ఉన్న మతలబులను బయటపెట్టడం ద్వారా ప్రతిపక్షాన్ని ఇరుకున పెట్టాలని భావిస్తోంది. తప్పును ఒప్పుకోకుండా తిరిగి హెరిటేజ్ సంస్థపై, ముఖ్యమంత్రి కుటుంబంపై వైసీపీ చేస్తున్న ఎదురుదాడిని తిప్పికొట్టేందుకు అసెంబ్లీని సరైన వేదికగా ప్రభుత్వం భావిస్తోంది.ప్రస్తుత పరిస్థితుల్లో వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చే ధైర్యం చేస్తారా అన్నది చర్చ నీయాంశంగా మారింది. సభలో చర్చ జరిగితే వాస్తవాలు బయటకు వస్తాయని, అది తమ రాజకీయ మనుగడకే ప్రమాదమని వారు ఆందోళన చెందుతున్నారు. శాసన సభకు గైర్హాజరై, శాసనమండలిలో మాత్రం నిరసనల పేరుతో కాలయాపన చేసి బయటకు వెళ్లిపోయే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. చర్చలో పాల్గొంటే సమాధానం చెప్పుకోలేక, పాల్గొనకపోతే పారిపోయారన్న ముద్ర పడుతుందన్న సందిగ్ధంలో ఆ పార్టీ నేతలు ఉన్నారు.హిందూ ధర్మంపై దాడులు జరుగుతున్నా చూస్తూ ఊరుకుంటే అది మరిన్ని అనర్థాలకు దారితీస్తుందని ప్రభుత్వం గట్టిగా నమ్ముతోంది.

భక్తుల మనోభావాలతో ఆడుకున్న వారిని చట్టపరంగానే కాకుండా, రాజకీయంగా కూడా ప్రజల ముందు దోష లుగా నిలబెట్టాలని చూస్తోంది. అందుకే ఈ వారంలోనే శాసనసభతో పాటు శాసనమండలిలో కూడా దీనిపై చర్చను చేపట్టాలని నిర్ణయించింది. ప్రజలకు అసలు నిజాలు తెలిస్తేనే తప్పుడు ప్రచారాలకు అడ్డుకట్ట పడు తుందని కూటమి నేతలు భావిస్తున్నారు. ప్రజలకు నిజాలు తెలియచేయడమే లక్ష్యంగా శాసనసభలో చర్చలు జరగనున్నాయి.

# నాయకత్వ లోపం కాదు.. సలహాల విషం

**విజయవాడ - సూర్య వాస్తవం**

ఒకప్పుడు జనంలోకి వెళ్లినప్పుడు జగన్ మోహన్ రెడ్డి ఎంతో ఆత్మవిశ్వాసంతో మాట్లాడేవారు. పాదయాత్ర సమ యంలో లక్షలాది మంది ముందు పేపర్ చూడకుండా గంటల తరబడి ప్రసంగించిన సందర్భాలు ఉన్నాయి. అప్పట్లో ఆయన మాటల్లో ఒక స్పష్టత, వేగం ఉండేవి. కానీ ఇప్పుడు సీన్ పూర్తిగా మారింది. చివరకు అందరికీ నమస్కారం అనాలన్నా లేదా లోకేష్ క్రికెట్ మ్యాచ్ చూడటం వంటి చిన్న విషయాలపై విమర్శలు చేయాలన్నా స్క్రిప్ట్ వైపు చూడాల్సి రావడం వెనుక ఏదో పెద్ద కుట్ర ఉందనే అనుమానం పార్టీ వీరాభిమానుల్లో మొదలైందిజగన్ రెడ్డికి ఏమీ తెలియదనే భ్రమను ఆయనే నమ్మేలా చేయడంలో సజ్జల రామకృష్ణారెడ్డి అండ్ టీమ్ సక్సెస్ అయిందనేది క్యాడర్ ప్రధాన ఆరోపణ. నువ్వు ఏదైనా తప్పు మాట్లాడితే పరువు పోతుంది.. ప్రత్యర్థులు ట్రోల్ చేస్తారు అని భయపెట్టి, ఆయనలోని సహజ సిద్ధమైన నాయకత్వ లక్షణాలను చంపేశారని కార్యకర్తలు భావిస్తున్నారు. ఈ అతి జాగ్రత్తే జగన్‌ను ఒక రీడింగ్ మెషిన్ గా మార్చేసింది. సొంతంగా ఆలోచించి మాట్లాడే శక్తి లేదనే ముద్ర పడేలా చేయడంలో సజ్జల క్యాంప్ వ్యూహం పక్కాగా అమలు జరుగుతోందని పిస్తోందని వైసీపీ కార్యకర్తలు సోషల్ మీడియాలో భగ్గుమంటున్నారు.రాజకీయాల్లో మాట తీరు చాలా ముఖ్యం. కానీ జగన్ రెడ్డి ప్రతి అక్షరాన్ని పేపర్ చూసి చదవడం వల్ల ఆయన సహజత్వం కోల్పోయారు. లోకేష్ కొలంబో వెళ్లడం వంటి అతి సామాన్యమైన అంశాలను కూడా చూసి చదవడం చూస్తుంటే.. అది జగన్ రెడ్డి వైఫల్యం కంటే, ఆయన చుట్టూ ఉన్న సలహాదారుల వైఫల్యమే అనిపిస్తుంది. నాయకుడిని ఒక రబ్బర్ స్టాంప్‌లా మార్చి, తామే సర్వస్వం అన్నట్టుగా సజ్జల వ్యవహరించడం వల్ల పార్టీ ఇమేజ్ గ్రౌండ్ లెవల్‌లో దారుణంగా పడిపోయిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. పార్టీ కోసం ప్రాణాలు ఇచ్చే కరడుగట్టిన కార్యకర్తలు సైతం ఈ



మార్పును జీర్ణించుకోలేకపోతున్నారు. జగన్ రెడ్డికి తెలియకుండానే ఆయనను ఒక బందీగా మార్చేశారని, ప్రతి చిన్న విషయానికి సలహాదారులపై ఆధారపడేలా చేయడం వెనుక లోతైన రాజకీయ కుట్ర దాగి ఉందనే చర్చ సాగుతోంది. జగన్ రెడ్డి ఇమేజ్‌ను టార్నిష్ చేసి, ఆయనను జనానికి దూరం చేయడమే సజ్జల అంతిమ లక్ష్యమా అనే ప్రశ్నలు ఇప్పుడు వైసీపీ సర్కిల్స్‌లో గట్టిగా వినిపిస్తున్నాయినిజానికి జగన్ రెడ్డికి ఉన్న వాగ్ధాటి గురించి అందరికీ తెలుసు. కానీ అధికారంలోకి వచ్చాక ఆయన చుట్టూ చేరిన కోటరీ ఆయనను ఒక చదువరీ గా మార్చేసింది. ప్రజల కళ్లలోకి చూసి మాట్లాడాల్సిన నాయకుడు, పేపర్ల వైపు చూస్తూ మాట్లాడటం వల్ల ఓటర్లతో కనెక్ట్ తగ్గిపోయింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, జగన్ రెడ్డి తన స్వయం ప్రతిపత్తిని కోల్పోయి, కేవలం సలహాదారుల చేతిలో కీలుబొమ్మగా మిగిలిపోతారనే ఆందోళన పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది.

# బాలయ్య, నాగబాబులకు మంత్రి పదవులు..?

**విజయవాడ- సూర్య వాస్తవం**

పొలిటికల్ గ్యాసిప్స్ అనేవి సర్వసాధారణం. ఎన్నికలతో పని లేకుండా ఇవి వినిపిస్తూనే ఉంటాయి. ఇప్పుడు నందమూరి బాలకృష్ణ విషయంలో ఒక వార్త వైరల్ అవుతోంది. త్వరలో నందమూరి బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వబోతున్నారు అన్నది ఈ వార్త సారాంశం. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉన్న నేపథ్యంలో నందమూరి బాలకృష్ణ కు మంత్రి పదవి ఇవ్వబోతున్నారనే వార్త పొలిటికల్ వర్గాల్లో హల్చల్ చేస్తోంది. అదే జరిగితే నందమూరి అభిమానులకు శు భవార్త. అయితే అదే సమయంలో కొన్ని రకాల సమీకరణల దృష్ట్యా.. బాలకృష్ణ కు మంత్రి పదవి ఇవ్వడం సాధ్యమేనా అనే చర్చ నడుస్తోంది.ఏపీ రాజకీయాలతో పాటు సినిమా రంగాల్లో నందమూరి కుటుంబానికి ప్రత్యేక స్థానం. ఎన్టీఆర్ నట వారసుడిగా తెరపైకి వచ్చారు బాలకృష్ణ. సినిమా రంగంలో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. రాజకీయాల్లోకి కూడా వచ్చారు. 2014 నవ్యాంధ్రప్రదేశ్ ఎన్నికల్లో తొలిసారిగా హిందూపురం నుంచి పోటీ చేసి గెలిచారు. హిందూపురం అంటే నందమూరి కుటుంబానికి పెట్టని కోట. అటువంటి చోట హ్యాట్రిక్ విజయం సాధించారు నందమూరి బాలకృష్ణ. ముచ్చటగా మూడోసారి గెలిచేసరికి బాలకృష్ణ కు మంత్రి పదవి దక్కుతుందని అంతా భావించారు. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది.తెలుగుదేశం పార్టీలో నందమూరి ఫ్యామిలీకి సరైన ప్రాధాన్యత లేకుండా పోయిందన్న విమర్శ రాజకీయ ప్రత్యర్థుల నుంచి వినిపిస్తూ ఉంటుంది. కానీ అటువంటిదేమీ పట్టించుకోరు నందమూరి బాలకృష్ణ. తన సినిమాలు తాను చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఎంత బిజీగా ఉన్నా హిందూపురం నియోజకవర్గానికి మాత్రం దగ్గరగానే ఉంటారు. ఇటీవల బాలకృష్ణ భార్య వసుంధర దేవి సైతం తరచూ హిందూపురం నియోజకవర్గం లో పర్యటిస్తూ వస్తున్నారు. బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వాలని హిందూపురం నియోజకవర్గం ప్రజలతో పాటు నందమూరి కుటుంబాభిమానులు కోరుతూ వచ్చారు. అయితే ఇప్పటికే క్యాబినెట్లో బాలకృష్ణ అల్లుడు నారా లోకేష్ మంత్రిగా ఉన్నారు. బావ చంద్రబాబు సీఎం గా ఉన్నారు. బాలకృష్ణ కు మంత్రి పదవి ఇస్తే రాజకీయ ప్రత్యర్థులు తప్పుడు ప్రచారం చేస్తారన్న ఆలోచన



చంద్రబాబులో ఉంది. ఇటువంటి నేపథ్యంలో నందమూరి బాలకృష్ణ కు మంత్రి పదవి ఇస్తారా? అనేది ఒక అనుమానం.త్వరలో మెగా బ్రదర్ నాగబాబును మంత్రి వర్గంలోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే నాగబాబును ఎమ్మెల్సీ చేశారు. విస్తరణలో ఆయనకు మంత్రి పదవి ఖాయం. అయితే మెగా కుటుంబంలో ఇద్దరికి ఇచ్చి.. నందమూరి కుటుంబంలో ఒకే ఒక్కడుగా ఉన్న బాలకృష్ణకు ఇవ్వకపోతే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని అంచనాలు ఉన్నాయి. పైగా నందమూరి కుటుంబాన్ని చంద్రబాబు పట్టించుకోవడం లేదన్న విమర్శకు బాలకృష్ణకు మంత్రి పదవి ఇవ్వడం ద్వారా చెక్ చెప్పవచ్చు. అందుకే ఈసారి మంత్రి పదవి బాలకృష్ణ కు ఖాయం అన్న ప్రచారం పొలిటికల్ వర్గాల్లో నడుస్తోంది. వీలైనంత త్వరగా పెండింగ్ సినిమాలు పూర్తి చేసి.. రాజకీయంగా యాక్టివ్ కావాలని చూస్తున్నారు బాలకృష్ణ. మెగా ఫ్యామిలీతో పాటు నందమూరి కుటుంబానికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా.. ఆ రెండు కుటుంబ అభిమానులతో మరోసారి అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు స్కెచ్ వేసినట్లు ప్రచారం నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి

# అంగన్వాడీ వర్కర్ల, హెల్పర్ల డిమాండ్లు సహేతుకం

**- వీరి డిమాండ్లు పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత**
**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లె - సూర్య వాస్తవం :** అంగన్వాడి వర్కర్ల, హెల్పర్ల డిమాండ్లు సమంజసం, సహేతుకమని, వారి డిమాండ్లను ఆలస్యం చేయకుండా పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ మీడియా ఛైర్మన్ డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి అన్నారు. గురువారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ అంగన్వాడీ వ్యవస్థను 1975 అక్టోబర్ 2న గాంధీ జయంతి నాడు నాటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రారంభించారన్నారు.

ఈ పథకం కాంగ్రెస్ పార్టీ మానస పుత్రిక.పిల్లల్లో పోషకాహార లోపం,శిశు మరణాలు తగ్గించడం,పాఠశాల పూర్వ విద్యను అందించడం,ఆరోగ్య పరిరక్షణ,వ్యాధి నిరోధక టీకాలు వేయించడం, గర్భిణుల, బాలింతల ఆరోగ్య సంరక్షణ ఇటువంటి బహుముఖ సేవలు అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు అందిస్తున్నారు దశాబ్దాలుగా పనిచేస్తున్నా వారికి అరకొర జీతాలు మాత్రమే ప్రభుత్వం ఇస్తున్నదన్నారు. అంగన్వాడీ వర్కర్లకు నెలకు 11500 రూపాయలు,అంగన్వాడీ హెల్పర్లకు నెలకు 7000 రూపాయలు మాత్రమే ప్రభుత్వం ఇస్తుంది.ఇది చాలా అన్యాయం. తమకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని గ్రాచుటీ నియమ నిబంధనలు రూపొందించాలని, మినీ అంగన్వాడీ సెంటర్లను అంగన్వాడీ సెంట్రల్‌గా మార్చాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తమకు వర్తింపజేయాలని, ఖాళీగా ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు భర్తీ చేయాలని ఈనెల 23వ తేదీ నుంచి అంగన్వాడీ వర్కర్లు,హెల్పర్లు రిలే దీక్షలు చేస్తున్నారు మార్చి రెండో తారీఖున విజయవాడలో మహాధర్నా నిర్వహించబోతున్నారు. వీరి రిలే దీక్షలకు, ధర్నాకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతిస్తుందని తులసి రెడ్డి అన్నారు.ఒక తల్లిగా,ఒక ఉపాధ్యాయురాలుగా, ఒక డాక్టర్‌గా, ఒక నర్సుగా వీరు బహుముఖ పాత్రలు పోషిస్తారని,కానీ వారి జీవితం దుర్భరంగా ఉందని ఇది ఏమాత్రం సమంజసం కాదని,వారి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తులసిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మల్లెం విజయ్ భాస్కర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ సందడిలో వైయస్ మనోహర్ రెడ్డి

**- నూతన వధూవరులను ఆశీర్వదించిన వైసీపీ శ్రేణులు**



**పులివెందుల- సూర్య వాస్తవం :** పులివెందుల పట్టణ పరిధిలో గురువారం ఎస్సీ ఎస్సార్ ఫంక్షన్ హాల్‌లో గురు సాయి తేజ అర్చన వివాహ వేడుకలు కళ్యాణం కమనీయంగా అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు రాచనేని వెంకటనారాయణ లక్ష్మమ్మ ప్రత్యేక ఆహ్వానం మేరకు పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పులివెందుల పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, బలిజ సంఘం నాయకులు తోటంశెట్టి హరి ఐటి ఆంజనేయులు కుప్పాల శ్రీరామ్ సుబ్బయ్య లు హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో భోగభాగ్యాలతో వర్ధిల్లాలని వివాహ బంధం అతి పవిత్రమైనదని తెలియజేస్తూ వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కళ్యాణ వేడుకలలో పలువురు వైయస్ మనోహర్ రెడ్డిని వైసిపి శ్రేణులను ఆప్యాయంగా పలువురు పలకరిస్తూ వివాహ వేడుకలలో గడిపారు. ఈ కార్యక్రమంలో రాచనేని వెంకటనారాయణ బంధుమిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## వై.యస్.ఆర్ కడప జిల్లా జేఏసీ చైర్మన్‌గా బి.శ్రీనివాసులు



**పులివెందుల- సూర్య వాస్తవం :** కడప జిల్లా ఏపీ ఎన్‌జీఓల జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు అధ్యక్షతన గురువారం సాయంత్రం కడప ఎన్‌జిఓ హోమ్‌లో జేఏసీ ఏర్పాటు చేయడమైంది. ఈ కార్యక్రమానికి అన్ని సంఘాల జిల్లా నాయ కులు జేఏసీగా ఏర్పాటు చేసుకోవడమైనది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్‌జీఓల కార్యవర్గ సభ్యులు, సిటీ ఎన్‌జీఓల కార్యవర్గ సభ్యులు, ఆర్.టి.సీ ఉద్యోగులు ఉపాధ్యాయులు, పింఛనుదారులు, మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఆత్మవిశ్వాసమే విద్యార్థిని బలం

**-నాసా పరీక్షలో భాష్యం పాఠశాల విద్యార్థుల ప్రతిభ**



**పులివెందుల- సూర్య వాస్తవం :** ఇటీవల నిర్వహించిన నాసో (ఎన్ఏఎస్ఓ )పరీక్షలో భాష్యం పాఠశాల విద్యార్థులు ప్రతిభను చాటుకున్నారు. రెండో తరగతి చదువుతున్న మహమ్మద్ రఫీ కుమార్తె మెహరీన్ అంజు రాష్ట్ర స్థాయిలో 98వ ర్యాంకు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. చిన్న వయసులోనే ఇంతటి ప్రతిభ కనబరిచిన ఆమె కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకం కలిసి ఈ విజయానికి దోహదపడ్డాయి. అదేవిధంగా, మరో 11 మంది విద్యార్థులు రెండో దశకు అర్హత సాధించడం పాఠశాల శ్రద్ధా, శ్రమలకు నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థుల సాధనను అభినందిస్తూ భాష్యం ప్రిన్సిపల్ షాహిన్, హెడ్‌మిస్ట్రెస్ శ్రీలక్ష్మి, కడప జోనల్ ఇన్‌చార్జ్ ఉమాదేవి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## పింఛన్ల దరఖాస్తులపై తప్పుడు ప్రచారం నమ్మవద్దు

**- ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి**



**సింహాద్రిపురం - సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త పింఛన్ల దరఖాస్తులకు సంబంధించి గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచా రంపై సింహాద్రిపురం ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి స్పందిస్తూ ప్రస్తుతం సచివాల యాల్లో కొత్త పింఛన్ల దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం కాలేదని, వస్తున్న వార్తలన్నీ తప్పుడు సమాచారం అని స్పష్టం చేశారు. గ్రామ/వార్డు సచివాలయాల్లో (స్వర్ణ గ్రామం / స్వర్ణ వార్డు) కొత్త పింఛన్లను అప్లై చేసే ఆప్షన్ ప్రస్తుతం ఓపెన్ కాలేదని,సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న దరఖాస్తు ఫారాలకు ఎటువంటి అధికారిక గుర్తింపు లేదన్నారు.వాటిని నింపడం వల్ల ఎటువంటి ఉపయోగం ఉండదని, అనధికారిక వ్యక్తులు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని, ఏదైనా సమాచారం ఉంటే అధికారికంగా ప్రభుత్వమే వెల్లడిస్తుందని తెలిపారు. ప్రస్తుతం కొత్త పింఛన్ల ప్రక్రియ నిలిచిపోయినప్పటికీ, ఒక ప్రత్యేక విభాగంలో మాత్రం దరఖాస్తుకు అవకాశం ఉంది. ఇప్పటికే పింఛన్ తీసుకుంటున్న భర్త మరణించినట్లయితే,సదరు భార్యకు వితంతు పింఛన్ అప్లై చేసే ఆప్షన్ సచివాలయాల్లో అందుబాటులో ఉందని కేవలం ఈ కేటగిరీ వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఈ విషయాన్ని గమనించి, అనవసరంగా సచివాలయాల చుట్టూ తిరిగి ఇబ్బంది పడొద్దని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## శాస్త్రోక్తంగా నందీశ్వరాలయ నూతన విగ్రహ ప్రతిష్ఠ, ఆలయ కుంభాభిషేకం








**వేంపల్లె - సూర్యవాస్తవం :** మండలంలోని నందిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ నందీశ్వరాలయ నూతన విగ్రహ ప్రతిష్ఠ (శ్రీ పార్వతీ దేవి సమేత మహా నందీశ్వర స్వామి వారి), కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించామని ఆలయ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ప్రతిష్టాచార్యులు కనుమళ్ళ సత్యనారాయణ శర్మ నేతృత్వంలో గణపతి పూజ, యాగశాల ప్రవేశం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించా మన్నారు. ఈ సందర్భంగా ప్రతిష్టాచార్యులు సత్యనారాయణ శర్మ మాట్లాడుతూ గురువారం (4వ రోజు) కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామివారి స్వహస్తములతో శ్రీ విజయ గణపతి, సుబ్రమణ్య స్వామి, కాలభైరవ, నవగ్రహ, శ్రీ నందీశ్వర మరియు ధ్వజ సాహిత శ్రీ పార్వతీ దేవి సమేత మహా నందీశ్వర స్వామివార్ల నూతన విగ్రహ ప్రతిష్ఠ, కుంభాభిషేక మహోత్సవ పూజా కార్యక్రమాలు వేద మంత్రోచ్చారణతో శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

**- పాల్గొన్న పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి**



**వేంపల్లె - సూర్య వాస్తవం :** వేంపల్లి మండలం నాగూరు గ్రామంలో బుధవారం శ్రీ ఆంజనేయస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ భక్తిశ్రద్ధలతో ఈ మహోత్సవాన్ని నిర్వహించారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ,పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి సతీసమేతంగా విచ్చేసి స్వామివారి ఆశీస్సులు పొందారు.ఆలయానికి చేరుకున్న ఆయనకు గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆంజనేయస్వామి వారి కృపాకటాక్షాలతో ప్రజలందరికీ మంచి జరగాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు..



## గృహప్రవేశ వేడుకల్లో స్నేహ బృందం



**– ఆహ్లాద వాతావరణంలో 1991 బ్యాచ్ స్నేహితుల కలయిక**

**సింహాద్రిపురం - సూర్యవాస్తవం :** సింహాద్రిపురం జడ్పీ స్కూల్లో 1991 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఆహ్లాదకర వాతావరణంలో గురువారం కడప నగరంలో మల్లేశ్వరి గృహప్రవేశ వేడుకలలో స్నేహ బృందం ఆత్మీయకంగా కలవడం జరిగింది. చిన్ననాటి స్నేహితురాలు గజ్జల మల్లేశ్వరి ప్రత్యేక ఆహ్వానం మేరకు స్నేహబృందం కడప నగరంలో నూతన గృహప్రవేశ పూజ కార్యక్రమ వేడుకలలో పాల్గొని మల్లీశ్వరి ఏర్పాటు చేసిన విందులో పాల్గొని ఆనందోత్సవాల మధ్య గడిపారు. అనంతరం పలు ప్రాంతాల నుండి వచ్చినటువంటి స్నేహితులు ఒకరికొకరు ఆప్యాయంగా పలకరిస్తూ సంతోషాన్ని వ్యక్తపరిస్తూ, ఇటువంటి స్నేహబృందం మరువలేనిదని, చిన్ననాటి తనంలో చదువుతున్న విషయాలను ఆడిన ఆటలను తలపిస్తూ సంతోషాల మధ్య తీపి జ్ఞాపకాలతో గడపడం సంతోషాన్ని కలిగిస్తూ కొత్త ఉత్సాహాన్ని నింపడం జరిగిందన్నారు. గృహప్రవేశం వేడుకలకు విజయవర్ధన్, మురళి, భాస్కర్, రజాక్, హరి, ఉదయ్, రామ్మోహన్, భాస్కర్, రామకృష్ణ, రాజన్న, చంద్రమోహన్, మురళి, మహిళా స్నేహితురాలు తదితరులు పాల్గొన్నారు



# బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన ఖాద్రి ఆలయం


- ఉత్సవాలతో కదిరికి ఆధ్యాత్మిక శోభ
- నేటి నుంచి శ్రీ ఖాద్రి లక్ష్మీ నారసింహస్వామి ఉత్సవాలు




**శ్రీ సత్యసాయి బ్యూరో - సూర్యవాస్తవం :** నవనారసింహ క్షేత్రాలాలో ఒకటై ఆధ్యాత్మిక క్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన కదిరి పట్టణం మరోసారి భక్తి సంబరంలో కళకళలాడబోతోంది. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఆలయ ప్రాంగణం ఉత్సవాలకు ముస్తాబయింది. కదిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారు స్వయంభూ రూపంలో వెలసినట్లు పురాణాలు చెబుతాయి. ఈ దేవాలయం దక్షిణ భారతదేశంలో ప్రముఖ నారసింహ క్షేత్రంగా ఖ్యాతి గాంచింది. స్వామివారు ప్రహ్లాదసమేతంగా శాంత మూర్తిగా దర్శనమిస్తూ, భక్తుల కష్టాలను నివారిస్తారనే విశ్వాసం ఉంది. ఆలయ నిర్మాణ శైలి, గర్భగుడి వైభవం, శిల్పకళా నైపుణ్యం ప్రత్యేక ఆకర్షణ. ఖాద్రీశుడి ఉత్సవాలు జరిగే వివరాలు..

శుక్రవారం అంకురార్పణ, శనివారం కళ్యాణోత్సవం, ఆదివారం హంస వాహనం, సోమవారం సింహ వాహనం, మంగళవారం హనుమంత వాహనం,బుధవారం బ్రహ్మగరుడ సేవ, గురువారం శేష వాహనం, శుక్రవారం సూర్య చంద్ర వాహనాలు, శనివారం మోహిని ఉత్సవం, ఆదివారం ప్రజాగరుడ సేవ, సోమవారం గజ వాహనం, మంగళవారం బ్రహ్మ రథోత్సవం, బుధవారం అలుకోత్సవం, గురువారం తీర్థవాది, పుష్ప యాగోస్తవం తో ఉత్సవాలు ముగు స్తాయి. ఉత్సవాలు అంకురార్పణ కార్యక్రమంతో ప్రారంభమవుతాయి. రోజువారీ వాహన సేవలు, కళ్యాణోత్సవం, గరుడసేవ, రథోత్సవం వంటి మహోత్సవాలు వైభవంగా నిర్వహించ బడతాయి. ఉత్సవాల సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి వేలాది మంది భక్తులు తరలివస్తారు. ప్రత్యేక దర్శనాలు, అన్న ప్రసాదం, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతాయి. ఆలయ వీధులు భజనలతో, మంగళవాయిద్యాలతో మార్మోగుతాయి. నరసింహ స్వామి వారు ధర్మరక్షకుడు.

ఉత్సవాల ద్వారా భక్తులకు ధైర్యం, భక్తి, విశ్వాసం పెంపొందిస్తారణి పెద్దలు చెబుతుంటారు. నేటి నుంచి ప్రారంభమయ్యే ఈ ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని పొందాలని ఖాద్రి ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణాధికారి వెండిదండి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు.




# రాష్ట్ర ఓబీసీ మోర్చా ఇన్‌ఛార్జిగా కాపు రామచంద్రారెడ్డి నియామకం

- ఓబీసీలకు పెద్దపీట వేస్తున్న బీజేపీ ప్రభుత్వం
- కేంద్ర ప్రధానమంత్రి రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు కాపు




**రాయదుర్గం - సూర్య వాస్తవం :** రాష్ట్ర ఓబిసి మోర్చా ఇన్చార్జిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ... తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన కేంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌కి కాపు రామచంద్ర రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని శక్తికి మించి శ్రమించి పార్టీ అభివృద్ధితోపాటు ఓబీసీ వర్గాల హక్కులను, సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని కాపు రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఓబీసీ వర్గాలను రాజకీయంగా సంఘటితం చేయడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హునికి చేరేలా పోరాడటం తన ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఉపా ధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఓబీసీ వర్గాల్లో బిజెపికి గణనీయమైన బలం చేకూరుతుందని, ఓబీసీలకు బిజెపి ప్రభుత్వం ద్వారా న్యాయం జరుగుతుందని, రాజకీయంగా బీసీలను ఎదగడానికి బిజెపి ప్రభుత్వం దోహదపడుతుందని రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## సామాజిక సేవకురాలు హేమలత లవణం జయంతి వేడుకలు




**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో గురువారం ఉదయం సామాజిక సేవకురాలు హేమలత లవణం 94వ జయంతి కార్య క్రమం కోశాధికారి జెన్నే కుల్లా యిబాబు,సెక్రెటరీ రామ్ మో హన్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్య క్రమంలోవక్తలు మాట్లాడుతూ హేమలత గుంటూరు జిల్లా వి నుకొండలో జాషువా,మరియ మ్మ దంపతులకు 1932 ఫిబ్ర వరి 26న ఆఖరి సంతానంగా జన్మించారు.నాస్తికత్వం,ప్రజా స్వామ్యం విలువలు,గాంధే య వాదం ఈమూడు విలువ లకు కట్టుబడిన గోపారాజు,రా మచంద్ర రావు కుమారుడు గోపరాజు లవణంతో ఆమే వివాహం జరిగింది.1961లో వాస వ్య విద్యాలయాన్ని స్థాపించి సమత, మమతల కోసం పాటుపడింది. శ్రీకాకుళం,కృష్ణా జిల్లాలో ఆర్థిక సమతా మండలి అనే సేవా సంస్థను స్థాపించి వెనుకబడిన వారిలో, నిమ్నకులాలలో చైతన్యం కోసం పలు కార్యక్రమాలు చేపట్టారు జోగి నులను,వారి పిల్లలను ఆదుకోవడానికి సమస్కార్ చెల్లి నిలయం అనే సంస్థలు ఏర్పరచిందని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రామ్ మోహన్, కోశాధికారి జెన్నే కు ల్లాయిబాబు, ఫక్రుద్దీన్, నారా యణరెడ్డి, వెంకటేష్, దేవదాస్, నారాయణ శెట్టి, చెన్నారెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# అశేష జనవాహిని మధ్య మఠాధిపతి శ్రీ శ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి పట్టాభిషేకం

**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం 8వ తరం12వ మఠాధి పతులుగా, శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాములవారు మఠాధిపతి పట్టాభిషేకం మహోత్సవాలు అశేష జనవాహిని మధ్య అంగరంగ వైభవంగా జరిగినట్లు మటన్ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చదివి రాళ్ల భూపేష్ రెడ్డి, మాజీ మంత్రి డియర్ రవీంద్రారెడ్డి మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడి, తెలంగాణ మాజీ మాజీ స్పీకర్, తెలంగాణ శాసనమండలి సభ్యులు, మధుసూదనాచారి తెలంగాణ క్రైమ్ బ్రాంచ్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్థిక నేరాల భాగం కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తులసి రెడ్డి, వివిధ పార్టీ నాయకులు స్వాములవారికి పూలమాలతో శాలువా తో సత్కరించారు. అలాగే శ్రీశైల శైవ క్షేత్ర మఠాధిపతులు శ్రీ శివ స్వామి వారు, శ్రీ ఈశ్వరి దేవి మఠం మఠాధిపతి శ్రీశ్రీ వీర శివ కుమార స్వాముల వారు, బ్రహ్మ పదం పీఠం కృష్ణమాచార్యులు, రవ్వలకొండ మఠాధిపతి, కందిమల్ల యపల్లె పుర సంస్థాన ప్రజలు, రాష్ట్ర నలుమూలల నుంచి శిష్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో కేరళ వాయి ద్యాలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలు స్వచ్ఛంద సంస్థలు కార్యక్రమాలు నిర్వహించారు. పట్టాభి షేకం తరువాత అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని ప్రత్యక్షంగా కలుసుకున్నారు. పోలీస్ సిబ్బంది స్థానిక ఎస్సై శివ ప్రసాద్. సీఐ లు. శివశంకర్. రమణారెడ్డి. భక్తులకు ఎక్కడ సౌకర్యం కలిగించకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని అన్ని వెంకటాద్రి స్వామి సోదరుడు శ్రీ దత్తాత్రేయ స్వామి. భవిష్యత్తు మేనేజర్ పిపిఎన్ ప్రసాద్ స్వామి పర్యవేక్షించి స్వాగతం పలికారు. అన్ని కార్యక్రమాలను జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీరనారాయణరెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, ముదుమాల పోలిరెడ్డి,ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి, మల్లికార్జున రెడ్డి, సాంబశివారెడ్డి, పూజ శివయ్య యాదవ్ ,రత్న కుమార్ యాదవ్, మున్సిపాలిటీ చైర్మన్ మాచునూరి చంద్ర, మైదుకూరు బిజెపి ఇన్చార్జ్ సుబ్బరాయుడు ,తదితర నాయకులు పాల్గొన్నారు.

## సమాజం పట్ల అవగాహన, సేవా తత్పరత ఎన్‌ఎస్‌ఎస్ ప్రాముఖ్యత

- ప్రధానోపాధ్యాయులు షేక్ మస్తాన్ వల్లి

**వేంపల్లె - సూర్య వాస్తవం :** వేంపల్లె మండలం చింతలమడుగుపల్లెలో వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్‌తో ప్రత్యేక శిబిరం ముగింపు సమావేశం జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎస్.నాగేంద్ర తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాఠశాల హెడ్మాస్టర్ షేక్ మస్తాన్ వల్లి మాట్లా డుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చక్కని ప్రవర్తనతో సమాజం పట్ల అవగాహన కలిగి సేవా తత్పరతను కలిగి దేశాభివృద్ధిలో పాలీ భాగస్తులు అగుట ఎంతో సంతోష దాయకమని కొనియాడారు. ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో అనేక కార్య క్రమాలు చేసి ప్రతిభా వంతులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగినది. శిబిరంలో పాల్గొన్న వాలంటీర్లకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సి మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ ఈ వారం రోజుల కార్యక్రమంలో చేపట్టిన కార్యక్రమాలకు విద్యార్థులు ఎంతో ముఖ్యమైన పాత్రను నిర్వహించారని తెలియజేశారు. ప్రతి ఒక విద్యార్థి సేవాభావంతో కలిగి ఉండాలని తద్వారా దేశాభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## నంద్యాల జిల్లా భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎస్.విజయభాస్కర్




**డోన్ -సూర్య వాస్తవం :** నంద్యాల జిల్లా భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఎస్. విజయభాస్కర్ కి నా తరఫున హృదయపూర్వక అభినందనలు. అఖిల భారత విద్యార్థి పరిషత్ ద్వారా విద్యార్థి ఉద్యమాలలో చురుకుగా పాల్గొని, డోన్ పట్టణంలో మొట్టమొదటిసారిగా అఖిల భారత విద్యార్థి పరిషత్‌ను స్థాపించిన ఘనత ఎస్. విజయభాస్కర్ అనేక అడ్డంకులు, వ్యతిరేకతలు ఎదురైనా, కొంతమంది విద్యార్థి సంఘాల నాయకులు మరియు రాజకీయ నాయకులు అడ్డుకునే ప్రయత్నాలు చేసినప్పటికీ, దృఢసంకల్పంతో సంస్థను ఏర్పాటు చేసి విజయవంతంగా నడిపించడం ఆయన నాయకత్వానికి నిదర్శనం. అప్పటి అఖిల భారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యదర్శి సునీల్ రెడ్డి నాయకత్వంలో ఆయన ఎంతో ఉత్సాహంతో పనిచేశారు. నేడు భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న సునీల్ రెడ్డి మార్గ దర్శకత్వంలో, భారతీయ జనతా యువమోర్చా నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడం ఎంతో గర్వకారణం. అంటూఎస్. విజయభాస్కర్ భవిష్యత్తులో కూడా యువతకు ప్రేరణగా నిలిచి, పార్టీ అభివృద్ధికి, సమాజ సేవకు మరింత కృషి చేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.

# ఆలయాల అభివృద్ధికి అదనపు నిధులు

- కోరిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసిన మంత్రి





**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం :** ఏపీ సచివాలయంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. టెంపుల్స్ డెవలప్‌మెంట్ ఫండ్, సిజిఎఫ్ గ్రాంట్లు, దూపా దీపం, శ్రీవాణి వంటి పథకాల కింద ఇప్పటికే రూ.17 కోట్లు విడుదలైనట్లు, మరో రూ.20 కోట్ల విలువైన దరఖాస్తులు పరిశీలనలో ఉన్నట్లు మంత్రి వివరించారు.



పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలకు త్వరితగతిన ఆమోదం ఇవ్వాలని అభ్యర్థించారు. ఆలయాల అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదలకు అవసరమైన నిధులు విడుదల చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై మంత్రి ఆనంరామ నారాయణరెడ్డి సానుకూలంగా స్పందించారు.

# అన్నమయ్య జిల్లాలో 'ఆపరేషన్ వజ్రప్రహార్' విస్ఫోటనం

చౌడేపల్లిలో రూ. 20.70 లక్షల విలువైన 'కూల్-లిప్' స్వాధీనం
- ఎస్పీ ధీరజ్ కునుబిల్లి
- మత్తు పదార్థాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న జిల్లా యంత్రాంగం
- చౌడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా కూల్ లిప్స్ స్వాధీనం
- మదనపల్లిలో 150 మంది పోలీసులతో కార్డన్ అండ్ సెర్చ్
- 24 వాహనాల సీజ్



**అన్నమయ్య బ్యూరో - సూర్యవాస్తవం :**
రాష్ట్రవ్యాప్త డ్రగ్ నిర్మూలన స్పెషల్ డ్రైవ్ 'ఆపరేషన్ వజ్రప్రహార్'లో భాగంగా అన్నమయ్య జిల్లా పోలీసులు భారీ విజయాన్ని నమోదు చేశారు. ఈరోజు మదనపల్లి లోని డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో, లిజిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ జిల్లాలో జరుగుతున్న ముమ్మర తనిఖీల వివరాలను వెల్లడించారు.
మీడియా సమావేశంలో ఎస్పీ వెల్లడించిన కీలక అంశాలు..

**చౌడేపల్లిలో భారీ రికవరీ:** ఆపరేషన్ వజ్రప్రహార్"లో భాగంగా చౌడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన దాడులలో సుమారు రూ. 20,70,000 (ఇరవై లక్షల డెబ్బై వేల రూపాయలు) విలువైన భారీ మొత్తంలో నిషేధిత 'కూల్-లిప్' పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ గారు ప్రకటించారు. మత్తు పదార్థాల సరఫరా వెనుక ఉన్న నెట్‌వర్క్‌ను ఛేదించడంలో ఇది కీలక ముందడుగు అని ఆయన పేర్కొన్నారు.

**మదనపల్లిలో నాకాబందీ:** మదనపల్లి టౌన్‌లోని నీరుగట్టువారిపల్లి, కాట్లాటపల్లి రోడ్డు మరియు రామిరెడ్డి లేఅవుట్ ప్రాంతాల్లో అదనపు ఎస్పీ యం. వెంకటాద్రి గారి పర్యవేక్షణలో 150 మంది పోలీసు సిబ్బందితో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించాం. ఈ తనిఖీల్లో డాగ్ స్క్వాడ్ సాయంతో ప్రతి ఇంటిని, అనుమానిత ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశామని తెలిపారు.

**నిబంధనల ఉల్లంఘనపై చర్యలు:** రికార్డులు సరిగా లేని24 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నాం. రౌడీ షీటర్లు, సస్పెక్ట్‌లను పిలిపించి వారి ప్రవర్తనపై గట్టి హెచ్చరికలు జారీ చేశాం.
చిన్న దుకాణాల్లో మత్తు పదార్థాలు విక్రయిస్తున్న వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇచ్చాం.

**పునరావృతమైతే కఠిన కేసులు నమోదు చేస్తాం.ఎస్పీ హెచ్చరిక:**
గంజాయి, సింథటిక్ డ్రగ్స్ లేదా నిషేధిత పొగాకు ఉత్పత్తుల సరఫరాలో ఎంతటి వారు ఉన్నా వదిలే ప్రసక్తే లేదు. ముఖ్యంగా విద్యాసంస్థల సమీపంలో నిఘా పెంచాం. యువత భవిష్యత్తుతో ఆడుకునే వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించడానికి కూడా సిద్ధంగా ఉన్నాం" అని ఎస్పీ హెచ్చరించారు.

**ప్రజలకు విజ్ఞప్తి:** జిల్లాలో మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ భారీ ఆపరేషన్లలో ప్రతిభ కనబరిచిన చౌడేపల్లి మరియు మదనపల్లి పోలీసు సిబ్బందిని, ఈగల్ టీం సీఐ వారి సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.







# ఐసీడీఎస్ పీడీగా బద్వేలు శ్రీదేవి

**అనంతపురం - సూర్య వాస్తవం :** అనంతపురం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గా బద్వేలు శ్రీదేవి గురువారం బాధ్యతలు చేపట్టారు. కడప జిల్లా బద్వేలు ప్రాజెక్ట్ సీడీపీఓగా పని చేస్తున్న ఆమెకు అనంతపురం పీడీ(ఎఫ్ఏసీ)గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. దీంతో ఆమె ఇక్కడికి వచ్చి అధికారిక బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు కలెక్టరేట్ లో కలెక్టర్ ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలసి, పూలమొక్క అందించారు. ఐసీడీఎస్ శాఖ తరపున చేపట్టిన కార్యక్రమాలు విజయవంతమయ్యేలా సమర్ధవంతంగా పని చేసి, శాఖను పురోగతిలో ముందుంచాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఆమె ఐసీడీఎస్ జిల్లా కార్యాలయానికి వచ్చారు. తన చాంబర్ లోకి అడుగుపెట్టగానే ఉద్యోగులందరూ తరలివచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. కణేకల్లు, అనంతపురం రూరల్, శింగనమల, గుత్తి, తాడిపత్రి సీడీపీఓలు నాగమణి, ఉమాశంకరమ్మ, చల్లా లలిత, ఎల్లమ్మ, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్లు బాబా. ధనలక్ష్మి, ఈఓ రఫీమున్నీసా, డీసీపీఓ మంజునాథ, డీవీసీ ఉమాదేవి, సఖి మేనేజర్ శాంతామణి, చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ కృష్ణమాచారి తమ సిబ్బందితో కలసి వచ్చి పీడీని మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు, పూలమొక్కలు అందించి స్వాగతం పలికారు. వారితో కాసేపు ఆమె మాట్లాడారు.

# నీటి సరఫరా పన్ను, మౌలిక సదుపాయాలపై శిక్షణ



**గుత్తి - సూర్య వాస్తవం :** గుత్తి మున్సిపాలిటీలో నీటి సరఫరా పన్ను, మౌలిక సదుపాయాలపై డి.ఈ.ఈ,ఏ.ఈ, మేనేజర్,ఆర్.ఓ,రెవెన్యూ అధికారు లు మరియు సచివాలయ సిబ్బంది తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి న కమీషనర్ బి.జబ్బార్ మియా ఈ సందర్భంగా వారు వివరాలు వెల్లడి స్తు వార్డుల యందు నీటి సరఫరా స మస్యలు లేకుండా జరుగుటకు గా ను ప్రతి సచివాలయ అమెనిటీస్ సెక్రెటరీ వార్డులలో పర్యటించి పైపు లైనుల సమస్యలు,లీకేజీలు, మరమ్మత్తులు,వివరాలు ఎప్పటి కప్పుడు డి.ఈ.ఈకి,ఏ.ఈకి,తెలి యజేసి చర్యలు చేపట్టుటకు ప్రతి రోజు ఫీల్డ్ యందు సందర్శించాలని అదేశించారు.వాటర్ ట్యాక్స్,ఇంటి పన్ను,మున్సిపల్ పన్నులు 100శాతం వసూలు అయ్యేలా చర్యలు చేప ట్టాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా పట్టణ ప్రజలకు విజ్ఞప్తి గా ఈ ప్రకటన ద్వారా మునిసిపల్ పనులకు సంబంధించిన బకాయి లు,2025-26 సంవత్సరపు పన్ను లను సకాలంలో చెల్లించి మున్సిపా లిటీ అభివృద్ధికి సహకరించాలని ఈ ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.ఈ కా ర్యక్రమంలో డి.ఈ.ఈ హేమచంద్ర కుమార్,మేనేజర్ రాంబాబు,ఏ.ఈ గోవిందప్ప,ఆర్.ఓ దాశరధి,సచివా లయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థినులకు కంటి అద్దాలు పంపిణీ



**కదిరి -సూర్య వాస్తవం :** తనకల్లు మండలం, కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కోటపల్లి సచివాలయం పరోధిలోని సిజీ ప్రాజెక్ట్ పాఠశాలలో డాక్టర్ ధర్మ రాజు ఆధ్వర్యంలో 40..మంది విద్యార్థి నులకు గురువారం కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ధర్మరాజు, ఎంపీ హెచ్ ఇ వో ... వెంకటరమణ,సీజీ ప్రాజెక్ట్ స్కూల్ ఎస్ ఓ, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ గణేష్ కుమార్ రెడ్డి, ఎం ఎల్ హెచ్ పి, సిహెచ్ఓ అయేషా,సచివాలయం ఏఎన్ఎం పద్మావతి.. కేజీబీవీ స్కూల్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు..పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలపై బిటిఏ వినతి

- కలెక్టర్, డీఈఓలకు డిమాండ్ల పత్రాలు సమర్పణ
- పెండింగ్ అంశాల పరిష్కారానికి విజ్ఞప్తి

**నాయుడుపేట - సూర్య వాస్తవం :**
ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బహుజన టీచర్స్ అసోసియేషన్ (బిటిఏ) రాష్ట్ర శాఖ పిలుపుమేరకు గురువారం తిరుపతి జిల్లాలో నాయకులు అధికారులను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, డీఈఓ కే. నవీన్ కుమార్‌లను కలిసి వివిధ సమస్యలను వివరించారు. విలేకరులతో మాట్లాడుతూ బిటిఏ నాయకులు ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న అపరిష్కృత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా పీఆర్సీ కమిషన్ అమలు, 30 శాతం మధ్యంతర భృతి, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు, సరెండర్ లీవ్‌లు (ఈఎల్) మంజూరు చేయాలని కోరారు.

అదేవిధంగా తక్కువ విద్యార్థుల సంఖ్య ఉన్న పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని పునఃసమీక్షించాలన్నారు. మెగా డీఎస్సీ--2025లో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకలపై విచారణ జరపాలని, 11వ పీఆర్సీ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. పదోన్నతుల్లో రోస్టర్ కమ్ మెరిట్ ఆధారంగా సీనియారిటీ జాబితా రూపొందించి పారదర్శకంగా అమలు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఎం.ఆర్. చక్రవర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్నాటి రామకృష్ణ, ఎంవీ శేషయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు గుంపెర్ల సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కార్యదర్శి జి.పెంచలయ్య, జిల్లా అధ్యక్షుడు డి.సిద్దయ్య, ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు, జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసులు, ప్రచార కార్యదర్శి కె.వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించి తక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరారు.





# పెళ్లి ఫోటోలు పంచుకున్న విజయ్ దేవరకొండ...






చూడ చక్కని జంట! టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో మోస్ట్ రూమర్డ్ జంటగా గుర్తింపు తెచ్చుకున్న విజయ్ దేవరకొండ , రష్మిక మందన్న గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. దీఎ: టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో మోస్ట్ రూమర్డ్ జంటగా గుర్తింపు తెచ్చుకున్న విజయ్ దేవరకొండ , రష్మిక మందన్న గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. 2018లో వచ్చిన ఃగీతాగోవిందంః సినిమాతో తమ అద్భుతమైన ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీతో అందరినీ ఆకట్టుకున్నారు. ఇక అప్పటినుంచి రిలేషన్ కొనసాగిస్తున్న వీరిద్దరూ మీడియా కంట పడకుండా జాగ్రత్తపడ్డారు .

కానీ అభిమానులు ఊరుకుంటారా? cవిరోష?c అంటూ ఈ జంటకు ముద్దుగా పేరు కూడా పెట్టేశారు. ఇక ఎప్పుడెప్పుడు తమ బంధాన్ని అధికారికంగా ప్రకటిస్తారని ఎదురుచూసిన అభిమానులకు శుభవార్త తెలుపుతూ ఫిబ్రవరి 26న వివాహ బంధంలోకి అడుగుపెడుతున్నాము cది వెడ్డింగ్ ఆఫ్ విరోష?c అంటూ అభిమానులు ప్రేమగా పెట్టిన పేరును స్వీకరిస్తున్నాం అంటూ ప్రకటించారు.అందులో భాగంగానే ఉదయపూర్ లోని హై ప్రొఫైల్ వెడ్డింగ్ ప్యాలెస్ లో విజయ్ దేవరకొండ , రష్మిక మందన్న ఉదయం 10:10 గంటలకు సన్నిహితులు, కుటుంబ సభ్యుల మధ్య హిందూ సాంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నారు.

మళ్లీ ఇదే రోజు సాయంత్రం 4:30 గంటలకు రష్మిక మత సాంప్రదాయ ఆచారాల ప్రకారం కొడవ పద్ధతిలో వివాహం చేసుకున్నారు. ఇకపోతే గత ఎనిమిది సంవత్సరాలుగా తమ రిలేషన్ తో అందరిని అయోమయంలో పడేసిన ఈ జంట.. ఎట్టకేలకు ఒక్కటయ్యారు. ఇక ఈ జంట పెళ్లి ఫోటోలు చూడడానికి అభిమానులు వేయికళ్లతో ఎదురు చూశారు. అంతేకాదు ఈ క్షణం కోసం ఎదురు చూడలేక అత్యాధునిక టెక్నాలజీ అయిన ఏఐ ద్వారా ఫోటోలు క్రియేట్ చేసి సంతృప్తి పడ్డారు. ముందే ఇలా కలిసిన విజయ్, రష్మిక ఇక అందరి అంచనాలకు తెర దింపుతూ ఎట్టకేలకు విజయ్ దేవరకొండ తన ఇన్స్టాగ్రామ్ ద్వారా పెళ్లి వేడుకకు సంబంధించిన ఫోటోలను పంచుకున్నారు. వధూవరులు విజయ్ దేవరకొండ, రష్మిక లక్ష్మీ నారాయణుల లాగా అందరి దృష్టిని ఆకట్టుకున్నారు. ముఖ్యంగా సాంప్రదాయ దుస్తుల్లో కనిపించిన తీరుకు అభిమానులు ఫిదా అవుతున్నారు. ఈ పెళ్లి ఫోటోలను విజయ దేవరకొండ పంచుకుంటూ రష్మిక మందన్నపై తనకున్న ప్రేమను వలకబోశారు. ఈ మేరకు విజయ్ దేవరకొండ..

cఅనుకోకుండా ఒక రోజు నేను రష్మికను మిస్ అయ్యాను. తను ఉంటే ఈరోజు బాగుండేదని నాకు అనిపించే విధంగా నేను ఆమెను మిస్ అయ్యాను. తను నా ఎదురుగా కూర్చుంటే నా భోజనం మరింత ఆరోగ్యంగా ఉండేది. ఆమె నాతో కలిసి చేసే వ్యాయామాలు నన్ను మరింత సరదాగా మార్చేసేవి. ఆమె ఉన్న ప్రతి చోట ఇంటి అనుభూతి కలుగుతుంది.

ప్రశాంతతను పొందడానికి మార్గం ఏర్పడుతుంది.. ఆమె నా జీవితంలోకి వచ్చిన ఆణిముత్యం అన్నట్టు విజయ్ దేవరకొండ రష్మిక మందన్న పై ఉన్న తన ప్రేమను వలకబోశారు. ఎట్టకేలకు ఈ అందాల ముద్దుగుమ్మను తన భాగస్వామిగా చేసుకొని కొండంత ప్రేమను పొందడానికి సిద్ధం అయిపోయారు. ఇక విజయ్ దేవరకొండ రష్మిక మందన్న పెళ్లి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.





# టీ20 వరల్డ్ కప్: జింబాబ్వేపై భారత్ భారీ విజయం.. సెమీస్ ఆశలు సజీవం



- సెమీస్ రేసులో నిలిచేందుకు కీలక మ్యాచ్‌లో భారత్ ఘన విజయం
- ఛేదనలో 20 ఓవర్లలో 6 వికెట్లకు 184 పరుగులు చేసిన జింబాబ్వే
- తొలుత బ్యాటింగ్‌లో 256 పరుగుల భారీ స్కోరు చేసిన టీమిండియా
- ఒంటరి పోరాటం చేసిన జింబాబ్వే బ్యాటర్ బ్రయాన్ బెన్నెట్ (97లి)

- బౌలింగ్‌లో రాణించిన అర్ష్‌దీప్ సింగ్.. మూడు వికెట్లు కైవసం

టీ20 ప్రపంచకప్‌లో సెమీస్ రేసులో నిలవాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో టీమిండియా స్ఫూర్తిదాయక ప్రదర్శన చేసింది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియం వేదికగా జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో జింబాబ్వేపై 72 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌లో పరుగుల వరద పారించిన భారత్, ఆ తర్వాత బౌలింగ్‌లోనూ రాణించి టోర్నీలో తమ సెమీఫైనల్ ఆశలను సజీవంగా ఉంచుకుంది.

భారత్ నిర్దేశించిన 257 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో జింబాబ్వే 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 184 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఓపెనర్ బ్రయాన్ బెన్నెట్ అద్భుత పోరాటపటిమ కనబరిచాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా, ఏమాత్రం బెదరకుండా భారత బౌలర్లను ఎదుర్కొన్నాడు. కేవలం 59 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సర్లతో అజేయంగా 97 పరుగులు చేసి ఒంటరి పోరాటం చేశాడు. మరో ఓపెనర్ మరుమణి (20) నెమ్మదిగా ఆడగా, కెప్టెన్ సికందర్ రజా (31) కాసేపు బెన్నెట్‌కు సహకరించాడు. బెన్నెట్, రజా క్రీజులో ఉన్నంతసేపు జింబాబ్వే స్కోరు బోర్డు ముందుకు కదిలింది. కానీ, అప్పటికే సాధించాల్సిన రన్‌రేట్ భారీగా పెరిగిపోవడంతో వారిపై ఒత్తిడి పెరిగింది. రజా ఔటైన తర్వాత జింబాబ్వే ఓటమి ఖాయమైంది. బెన్నెట్ పోరాటం కేవలం ఓటమి అంతరాన్ని తగ్గించడానికి మాత్రమే ఉపయోగపడింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్ అద్భుతంగా రాణించి 4 ఓవర్లలో కేవలం 24 పరుగులిచ్చి 3 కీలక వికెట్లు పడగొట్టాడు. అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, శివమ్ దూబే చెరో వికెట్ తీశారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 256 పరుగుల భారీ స్కోరు సాధించింది. యువ ఓపెనర్ అభిషేక్ శర్మ (30 బంతుల్లో 55) అద్భుతమైన హాఫ్ సెంచరీతో శుభారంభం అందించాడు. సంజూ శాంసన్ (24), ఇషాన్ కిషన్ (38), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (33) కూడా వేగంగా ఆడారు. చివర్లో హార్దిక్ పాండ్యా (23 బంతుల్లో 50లి), తిలక్ వర్మ (16 బంతుల్లో 44లి) ఆకాశమే హద్దుగా చెలరేగారు. వీరిద్దరూ కేవలం 31 బంతుల్లోనే 84 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పి జట్టు స్కోరును 250 దాటించారు. ఈ విజయంతో భారత్ తన సెమీస్ అవకాశాలను మెరుగుపరుచుకుంది. సెమీఫైనల్‌కు అర్హత సాధించాలంటే తమ తదుపరి మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై తప్పక గెలవాల్సి ఉంటుంది. ఈ మ్యాచ్ మార్చి 1న జరగనుంది. అటు, జింబాబ్వేపై టీమిండియా విజయంతో... దక్షిణాఫ్రికా జట్టుకు సెమీస్ బెర్తు ఖరారైంది.

# సిబ్బంది లేక....సేవలందక...!

- అనంతపురం మున్సిపాలిటీలో సిబ్బంది కొరత
- ఎక్కడికక్కడ చెత్తనిల్వలు స్థానికుల ఇబ్బందులు

**అనంతపురం – సూర్య వాస్తవం :** అనంతపురం మున్సిపాలిటీలో తీవ్రమైన సిబ్బంది కొరతతో పరిపాలన, పారిశుధ్య పనులు గాడితప్పుతున్నాయి. ముఖ్యంగా మురుగు కాలువల శు








భ్రత అస్తవ్యస్తంగా తయారైంది. చెత్త నిల్వలు పేరుకుపోవడం, కాలువల్లో నీరు నిలిచిపోవడంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. ఈ సమస్యపై ప్రజలు అధికారులకు విన్నవించినా పరిష్కారం కావడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. అనంతపురం నగరంలోని స్థానిక 21 డివిజన్ అంబేద్కర్ నగర్, మున్నా నగర్ లోని కాలువలు అపరిశుభ్రంగా తయారయ్యాయని దీనివల్ల కాలువలో నుంచి దోమలు పెరిగి వ్యాధుల ముప్పు పెరుగుతోందని స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రోజూ ఇక్కడ పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో ముక్కు మూసుకుని వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డివిజన్ కు నలుగురు కార్మికులు ఉన్నచోట ఇద్దరు మాత్రమే పని చేస్తున్నారని.... పలుమార్లు మున్సిపాలిటీలో ఫిర్యాదు చేసిన పట్టించుకునే నాధుడే లేరని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా సాగేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# మాజీ ముఖ్యమంత్రిని కలిసిన విద్యార్థి సంఘం అధ్యక్షుడు



**పులివెందుల– సూర్య వాస్తవం :** పులివెందుల రెండు రోజుల పర్యటనలో భాగంగా జగన్ క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని, వైకాపా నియోజకవర్గ విద్యార్థి విభాగ అధ్యక్షుడు పోరెడ్డి జస్వంత్ రెడ్డి, (నాని) మహేంద్ర లు కలిశారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జరిగే అన్యాయాలపై పోరాటం చేయాలన్నారు. విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసు కుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారికి తెలిపారు.

# జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటా

### - వైఎస్ జగన్‌ను కలిసిన సోషల్ మీడియా కన్వీనర్ హరీష్ రెడ్డి



**యాడికి – సూర్యవాస్తవం :** వైయస్‌జగన్ మోహన్ రెడ్డిని బుధవారం పులివెందుల లోని ఆయన కార్యాలయంలో యాడికి మండలం సోషల్ మీడియా కన్వీనర్ సిద్ధవటం హరీష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీలో తనకు సముచిత స్థానం కల్పించి, "నేను ఉన్నాను" అంటూ భరోసా ఇచ్చిన జగన్ అన్నకు జీవితాంతం రుణపడి ఉంటానని హరీష్ రెడ్డి తెలిపారు. పార్టీ పట్ల తనకు ఉన్న నిబద్ధతను తెలియజేస్తూ, భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. నాయకత్వం ఇచ్చిన ప్రోత్సాహం తనకు మరింత ఉత్సాహాన్ని కలిగించిందని అన్నారు. జగన్ నాయకత్వంలో పార్టీ మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ, మండల స్థాయిలో సోషల్ మీడియా కార్యకలాపాలను మరింత నిర్వహిస్తామని హరీష్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రజల వద్దకే పరిపాలన

- పల్లెనిద్రతో పోలీసుల ప్రజాసంబంధ బలోపేతం
- కొత్తూరు గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం
- సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై అవగాహన

**పెళ్లకూరు – సూర్య వాస్తవం :** ప్రజల సమస్యలను గ్రామ స్థాయిలోనే తెలుసుకొని తక్షణ పరిష్కారం చూపాలనే లక్ష్యంతో పోలీస్ శాఖ చేపట్టిన "పల్లెనిద్ర" కార్యక్రమం గురువారం పెళ్లకూరు మండలం కొత్తూరు గ్రామంలో విజయవంతంగా నిర్వహించారు. పోతురాజు గుడి వద్ద, రావులపాడు పంచాయతీ పరిధిలోని గ్రామ ప్రజలతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వరరావు ఆధ్వర్యంలో, పెళ్లకూరు సబ్ ఇన్‌స్పెక్టర్ దారం ఆదిలక్ష్మి నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. గ్రామస్తులతో మమేకమై వారి సమస్యలను ఓపికగా విని, పరిష్కార మార్గాలను వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు గ్రామ ప్రజలకు సైబర్ క్రైమ్ నేరాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీలు పంచుకోవడం, ఫేక్ కాల్స్ వంటి మోసపూరిత చర్యలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద కాల్స్ లేదా సందేశాలపై వెంటనే పోలీసులకు సమాచారం



అందించాలని కోరారు. అలాగే రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడపకూడదని హెచ్చరించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మోటారు వాహన చట్టాలను కఠినతరం చేసిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని తెలిపారు. పల్లెనిద్ర కార్యక్రమంలో పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అవలంబిస్తూ ప్రతి వ్యక్తితో క్షుణ్ణంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసి, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు పోలీసులు అన్ని విధాల అండగా ఉంటారని ఎస్సై దారం ఆదిలక్ష్మి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐ సంగమేశ్వరరావు, ఎస్సై దారం ఆదిలక్ష్మి, పెళ్లకూరు మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య యాదవ్, కోట రమేష్ యాదవ్, మేడం చంద్ర, మేకపిల్ల రవి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ స్థాయిలో నిర్వహించిన ఈ పల్లెనిద్ర కార్యక్రమం ద్వారా ప్రజల్లో భద్రతా భావన పెరిగిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# అఖిల భారత రెడ్డి సంఘం అనంతపురం జిల్లా మహిళా అధ్యక్షురాలిగా కె.మల్లేశ్వర్ రెడ్డి

### - జిల్లా అధ్యక్షురాలు గా నియమించిన జగన్ మోహన్ రెడ్డి, శకుంతల రెడ్డి, రామ భూపాల్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డిలకు కృతజ్ఞతలు



**అనంతపురం – సూర్య వాస్తవం:** అఖిల భారత రెడ్డి సంఘం అనంతపురం జిల్లా మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలుగా అనంతపురం రూరల్ మండలానికి చెందిన కె.మల్లేశ్వరి రెడ్డి అను తనను నియమించి నట్లు ఆమె తెలిపారు. గురువారం మల్లేశ్వరి రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం తో తనను అఖిల భారత రెడ్డి సంఘం అనంతపురం జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నియమించి నందుకు రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్రప్రధాన కార్యదర్శి మురుకూటి రామభూపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్న పురెడ్డి శకుంతలరెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డి లు తనకు ఈ పదవి నియమించినందుకు అభినందనలు తెలుపుచున్నాను అని అన్నారు. జిల్లాలో అఖిల భారత రెడ్డి సంఘాన్ని బలోపేతం చేస్తానని, రెడ్డి మహిళలకు, రెడ్డి జాతికి నా సాయి శక్తుల కృషి చేస్తానని,రెడ్డి అభివృద్ధి కొరకు మహిళల రక్షణ కొరకు సంక్షే మం కొరకు నా వంతు కృషి చేస్తానని, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు, రెడ్డి సంఘంలోని సభ్యులందరికీ

# చెరువు నీటి రాజకీయ తుఫాన్

- అధికార దుర్వినియోగంపై కామిరెడ్డి ఘాటు ఆరోపణలు
- 40 ఎకరాల పంటలపై కక్షసాధింపు చర్యలేనా?
- రూ.40 లక్షల నష్టం ముప్పు
- అనర్హుల చేతుల్లో నీటిపారుదల సంఘం?

**పెళ్లకూరు – సూర్య వాస్తవం :** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం చిల్లకూరు గ్రామంలో చెరువు నీటి పంపిణీ అంశం తీవ్ర రాజకీయ వివాదానికి దారి తీసింది. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి , మాజీ ఎన్‌డీబీసీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి తన వ్యవసాయ భూములకు సాగునీరు నిలిపివేసినట్లు ఆరోపిస్తూ అధికార వర్గాలపై మండిపడ్డారు. తనకు తన కుటుంబ సభ్యులకు కలిపి సుమారు 40 ఎకరాల సాగుభూమి ఉన్నదని, ఆ భూములకు చింతలమ్మ చెరువు, చిల్లకూరు చెరువు, మన్నెముతేరి చెరువుల నుండి నీటిని వినియోగించుకుంటున్నామని తెలిపారు. అయితే ప్రస్తుత ప్రభుత్వానికి చెందిన నాయకులు పాపాడి రాజా రెడ్డి, సన్నాడి రెడ్డి వేణు రెడ్డి రాజకీయ కక్షసాధింపుతో ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు పై ఒత్తిడి తెచ్చి తన పొలాలకు నీళ్లు రాకుండా అడ్డుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. నీటి సరఫరా నిలిచిపోవడంతో పంటలు ఎండిపోతు న్నాయని, దాంతో సుమారు రూ.40





లక్షల మేర నష్టం వాటిల్లే పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుగా తన హక్కును కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే చెరువు కింద సెంటు భూమి కూడా లేని పాపాడి రాజా రెడ్డి, నీటిపారుదల సంఘం అధ్యక్షుడిగా కొనసాగడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. భూమి లేని వ్యక్తి నీటి పంపిణీపై నిర్ణయాలు తీసుకోవడం చట్టబద్ధమా అని నిలదీశారు. అలాగే సన్నాడి రెడ్డి వేణు రెడ్డికి కూడా చెరువు కింద భూమి లేదని, అయినప్పటికీ ఆయన నీటి సరఫరాలో జోక్యం చేసుకుంటూ గ్రామంలో ఉద్రిక్తతలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. "రాజకీయ భేదాభిప్రాయాల పేరుతో రైతుల పంటలను బలి చేయడం అన్యాయం" అని కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. త్వరలో నిర్వహించనున్న గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి పూర్తి వివరాలతో ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. గ్రామంలో ఈ చెరువు నీటి వివాదం రాజకీయ రంగు పులుముకోవడంతో పరిస్థితులు

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )